WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, జనవరి 27, 2025 | సంపుటి - 21 | సంచిక 130 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఎర్రగుంట తండాలో లాఠీచార్జ్

- ప్రశ్నిస్తే రక్తాలు వచ్చేలా విరుచుకుపడతారా..
- జనగామ లాఠీచార్జ్‌పై హరీశ్‌రావు సీరియస్



తరువాయి 2లో..

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

ఆకట్టుకున్న శకటాలు..



జాతీయ జెండాను ఆవిష్కరించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో



ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు.



# వంటగదిలో ఎలుకలు, బొద్దింకలు

### శ్రీచైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు

- ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ
- హైదరాబాద్‌లోని హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు తెలిపిన అధికారులు
- సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలు సీజ్
- ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యా సంస్థలకు సంబంధించిన సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ రద్దు చేసింది. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. శ్రీచైతన్య విద్యాసంస్థలోని కిచెన్‌లో శుక్రవారం నాడు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కిచెన్ నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్ని హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నారు. వేల మందికి భోజనాన్ని తయారు చేస్తున్న కిచెన్ అపరిశుభ్రంగా ఉండటంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్‌లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు.

వివరాలు 2లో..

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ చేసిందేమీ లేదు



- కేంద్ర హోం మంత్రి రాజ్యాంగాన్ని అవమానించిన తీరు బాధాకరం
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# తాము చెప్పింది చేసి చూపిస్తాం




## నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- చిట్టచివరి అర్హుని వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తాం
- వ్యవసాయ యోగ్యమైన భూములకు మార్చి 31 లోపు 10 వేల కోట్లు రైతులకు ఇస్తాం
- గ్రామసభల్లో అక్కడక్కడ కావాలనే కొందరు గందరగోళం సృష్టిస్తున్నారు
- కష్టాల్లో ప్రజలకు తోడుగా నిలబడే నాయకత్వం మాది.. దోచుకునే నీతి మీది
- చంద్రవంచలో నాలుగు కొత్త పథకాలను లాంచనంగా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని నిరుపేదల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 119 నియోజకవర్గాలలో చిట్ట చివరి అర్హుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను తాను ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం (నారాయణపేట జిల్లా) కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు.

నేడు నాలుగు కొత్త పథకాలు రాష్ట్రవ్యాప్తంగా కొడంగల్ నియోజకవర్గం నుంచే మొదటగా ప్రారంభం అయ్యాయంటే ఎంతో గౌరవం అన్నారు. భూమికి , విత్తుకు ఎంత అనుబంధమో కాంగ్రెస్కు రైతులకు అంత అనుబంధం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారని, యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా 72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. ఆనాటి తమ ప్రభుత్వం వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని నిరూపించారన్నారు. నాటి తమ పాలనను వారసత్వంగా తీసుకొని నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించాం అని తెలిపారు. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తి చేశామన్నారు. మొదటి విడత రైతు భరోసా లో భాగంగా దాదాపు 7 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశామని వెల్లడించారు. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి యేడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకున్న ప్రభుత్వం తమదన్నారు.

వివరాలు 2లో..






తరువాయి 2లో..

## రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు

తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత రాజ్యాంగంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఎమ్మెల్సీ కవిత

### వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు

## రాజ్యాంగ స్ఫూర్తితో కృషి

- పద్మభూషణ్ అవార్డు పొందిన నందమూరి బాలకృష్ణకు అభినందనల వెల్లువ
- పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అభినందనలు
- ప్రధాని మోదీకి కూడా మన శకటం బాగా నచ్చింది : చంద్రబాబు



2

**అమరావతి, (నినాదం):** ఏపీలో కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని సీఎం అన్నారు. శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయ సమైక్యత, సమగ్రత, సోదరభావం అనే మూలాల మీద ఏర్పడిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి

## అసహనానికి పరాకాష్ట.. కేటీఆర్

- ఇందిరమ్మ పేరు పెడితే నగదు ఇవ్వరా? ఎలా ఇవ్వరో మేము చూస్తాం
- బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదు
- తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2

**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరు కారణంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జీర్ణం కావడం లేదని.. ఈ నేపథ్యంలో ఆయనకు ఈనో ప్యాకెట్లు పంపిస్తానని

## ఢిల్లీ ప్రజలకు రెండు నమూనాలు



2

మొదటిది కేజ్రీవాల్ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేస్తారు. రెండవది బీజేపీ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బు ధనవంతులైన వారి స్నేహితుల జేబుల్లోకి వెళ్తుంది.

- 500 మంది ధనవంతులకు.. పది లక్షల కోట్ల రుణాలను బీజేపీ మాఫీ చేసింది: అరవింద్ కేజ్రీవాల్

## ఘోర రోడ్డు ప్రమాదం

రెండు ఆటోలపైకి దూసుకెళ్లిన లారీ.. ఏడుగురు దుర్మరణం

2

**వరంగల్, (నినాదం):** వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం రోడ్డుపై బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఐరన్ రాడ్లు ఆటోలపై పడ్డాయి. దీంతో ఆటోలు నుజ్జునుజ్జయ్యాయి.



### సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు

## యూపీఎస్సీ కొత్త రూల్స్



**హైదరాబాద్, (నినాదం):** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2025 నోటిఫికేషన్ తాజాగా విడుదలైన సంగతి తెలిసిందే. అయితే ఈ ఏడాది నుంచి సివిల్స్‌అభ్యర్థులకు కేంద్రం కొత్త నిబంధన తీసుకొచ్చింది. ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకొనే సమయంలో అభ్యర్థుల వయసు, రిజర్వేషన్ కోటాకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని హుకూం జారీ చేసింది. ఈ విషయాన్ని ఇటీవల ప్రకటించిన కొత్త నోటిఫికేషన్‌లో

▸▸తరువాయి 2లో

## పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వం

- పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నాం
- సీతారామ ప్రాజెక్టు సైతం త్వరలోనే పూర్తికానుంది
- కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్
- సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ఖమ్మం, (నినాదం):** గత పదేళ్లలో పేదలకు ఇళ్లు సైతం నిర్మించి ఇవ్వలేదంటూ కేసీఆర్ ప్రభుత్వంపై సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ముదిగొండ మండలం ఖానాపురంలో 107 మందికి ఇళ్లు, 32 మందికి రేషన్ కార్డులను ఆయన అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పేదల కోసం నాలుగు పథకాలు ప్రారంభించుకుంటున్నామన్నారు. పేద వారికి పథకాలు అందజేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తోపాటు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని

▸▸తరువాయి 2లో



### బీజేపీకి రాజ్యాంగం అంటే

## గౌరవం లేదు

- బీజేపీ అధికారంలో ఉంటే రిజర్వేషన్లను ఎత్తివేస్తుంది..
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

2



### సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు
## యూపీఎస్సీ కొత్త రూల్స్

కూడా పేర్కొంది. గతంలో ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన తర్వాతనే అభ్యర్థుల వయసు, రిజర్వేషన్ ధ్రువీకరించే పత్రాలు సమర్పించేవారు. గతేడాది మాజీ ఐఏఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేద్కర్ కేసులో తప్పుడు ఓబీసీ, మెడికల్ సర్టిఫికెట్ సమర్పించి కొలువు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్‌కు ఎంపికైనట్లు తేలడంతో ఆమెను డీబార్ చేస్తూ యూపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. ఈ నేపథ్యంలో కమిషన్ కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది. జనవరి 22న విడుదలైన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రూల్స్–2025 ప్రకారం సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో అప్లికేషన్‌లో పుట్టిన తేదీ, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, మాజీ సైనికుల వివరాలు, విద్యార్హతలు, సర్వీస్ ప్రిఫరెన్స్‌లను పేర్కొనాలని స్పష్టం చేసింది. అలాగే వాటిని రుజువు చేసే పత్రాలను కూడా కచ్చితంగా అప్‌లోడ్ చేయాలని పేర్కొంది. ఒకవేళ దరఖాస్తుతోపాటు ఈ పత్రాలు సమర్పించని పక్షంలో అభ్యర్థిత్వం రద్దు చేస్తామని కమిషన్ స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష మే 25న నిర్వహించనున్నట్లు యూపీఎస్సీ ప్రకటించింది. మొత్తం 979 పోస్టులను ఈసారి భర్తీ చేయనుంది. ఇందులో దివ్యాంగులతోపాటు ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుంది. యూపీఎస్సీ వైబ్‌సైట్‌లో ఫిబ్రవరి 11, 2025వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

## అసహనానికి పరాకాష్ట.. కేటీఆర్

తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిన అనంతరం రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అసహనానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పరాకాష్టగా మారారన్నారు. పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుంటే.. అవి ఎందుకు అని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశ్నించారని గుర్తు చేశారు. ఏ ఊరికి పోదామో నువ్వే డిసైడ్ చేయి.. ఒక్క లబ్దిదారుడికి అన్యాయం జరిగినా అడగాలంటూ కేటీఆర్‌కు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. ఇక రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాలు ఉండాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడంపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందిరమ్మ పేరు పెడితే నగదు ఇవ్వారా? ఎలా ఇవ్వరో మేము చూస్తామన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి అవహేళగా మాట్లాడితే.. ఊరుకునేది లేదంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇందిరాగాంధీని గతంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్.. అపర కాళీకా మాతతో పోల్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 10 నెలల కాలంలో.. జీఎస్టీ రూపంలో రూ. 37 వేల కోట్లు కేంద్రం వసూల్ చేసిందని.. మరి అందులో తెలంగాణకు కేంద్రం ఎంత ఇచ్చిందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. దీన్ దయాళ్ అంత్యోదయ, దీన్ దయాళ్ గృహ జ్యోతి వంటి పేర్లు.. ప్రభుత్వ పథకాలకు ఎందుకు పెట్టారని బీజేపీ నేతలను సూటిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని.. ఒక్క రూపాయి అయినా.. కేంద్రం నుంచి అదనంగా తీసుకు వచ్చారా? అని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు పొన్నం ప్రభాకర్ చురకలంటించారు.

## పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వం

అమలు చేస్తుందని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నామని సోదాహరణగా వివరించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ను అభివృద్ధి చేసుకొందామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రూ. లక్ష 75 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకు వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని సైతం ప్రారంభించామన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు సైతం త్వరలోనే పూర్తికా నుందని చెప్పారు. కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కేసీఆర్ నిర్మించారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిప్పికొట్టారు. నాలుగేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలు వేర్వేరు కాదని.. అందుకు తనకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జీగా తనను నియమించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు పథకాలు ఎలా అమలు చేశామో.. ప్రస్తుతం అలాగే అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే ఉపాది హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది.. కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుర్తు చేశారు.

## ఘోర రోడ్డుప్రమాదం

ఇనుప రాడ్లు మీద పడటంతో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో డ్రైవర్ కాలు కూడా విరిగిపోయింది. ఇనుప రాడ్ల కింద మరికొందరు వ్యక్తులు ఉన్నట్లుగా తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారిని మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితానగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

## బీజేపీకి రాజ్యాంగం అంటే గౌరవం లేదు

**విజయవాడ, (నినాదం):**
బీజేపీకి ఇవ్వాళ రాజ్యాంగం అంటే గౌరవం లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులను సైతం బీజేపీ అవమానిస్తోందని.. అంబేద్కర్‌ను హేళన చేస్తున్నారని అన్నారు. మహాత్మ గాంధీని విలన్‌గా చూపిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను వైఎస్ షర్మిల ఎగురవేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ఏడు దశాబ్దాల క్రితం ఇదే రోజు మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. మన దేశం ఒక స్వయం పరిపాలిత దేశంగా మారిందని తెలిపారు. మన దేశం విభిన్న సంస్కృతితో కూడిన నిలయమని.. భిన్నత్వంలో ఏకత్వం మన నినాదమని అన్నారు. మనకున్న ఈ హక్కులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించినవే అని గుర్తుచేశారు. గాంధీని చంపిన గాడ్సేకి గుడులు కడుతున్నారని.. మతం,కులం పేరుతో కలహాలు రేపుతున్నారని బీజేపీపై షర్మిల మండిపడ్డారు. దేశ సంపదను మోదీ తన దోస్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ వేదికగా అంబేద్కర్ ను అవమానిస్తే టీడీపీ, వైసీపీలు బీజేపీతో జత కట్టి అన్యాయానికి వత్తాసు పలుకుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన హామీలపై మోసం చేసినా పోటీ పడి పొత్తులు పెట్టుకుంటున్నాయని విమర్శించారు. చంద్రబాబుది తెరముందు పొత్తు.. జగన్‌ది తెరవెనుక పొత్తు అని ఎద్దేవా చేశారు. జగన్ బీజేపీకి గులాంగిరీ చేశారని వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. వైసీపీకి దళితులు ఓట్లు వేసి గెలిపిస్తే వారి పట్ల కృతజ్ఞత భావం లేదని.. దళితులను అవమానిస్తుంటే కనీసం చిన్న ఖండన కూడా లేదని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాలు పెడితే గౌరవం ఉన్నట్లు కాదని.. అంబేద్కర్ కి అవమానం జరిగితే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగాన్ని మార్చుతుందని.. రిజర్వేషన్లు ఎత్తేస్తుందని.. మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ దేశానికి మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు.

# తాము చెప్పింది చేసి చూపిస్తాం

అంతకుముందు సీఎం కార్యక్రమాన్ని సీ ఎస్ శాంతకుమారి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన నాలుగు కొత్త పథకాల ప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు రాష్ట్రంలో రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా కొడంగల్ నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదన్నారు. 2023 లో జరిగిన ఎన్నికల్లో కొడంగల్ ప్రాంత కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎంతో కష్టపడి నన్ను ఎమ్మెల్యే గా ఎన్నుకుంటే సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నన్ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా నియమించారని అన్నారు. ముఖ్య మంత్రి అయ్యాక కొడంగల్ కు ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్నానని, కానీ 4 కోట్ల రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తూనే కొడంగల్ అభివృద్ధికి పాటు పడుతున్నానని చెప్పారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు 50 లక్షల పేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అని చెప్పారు. గతంలో తమ ప్రభుత్వం ఆడపడుచులకు దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ ను 400 కు ఇస్తే ఎన్డీఏ, కేసీఆర్ ప్రభుత్వం 1200 చేసిందని విమర్శించారు. మళ్ళీ ఇప్పుడు ప్రజా పాలనలో తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా 13 నెలలు గా 120 కోట్ల ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేశారని, అందుకుగాను ఆడబిడ్డల ఉచిత ప్రయాణం కోసం ఇప్పటి వరకు ఆర్టీసీ కి 4000 కోట్లు ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్నారు. పేదలను ఇంకా ఆదుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. గతంలో రైతు భరోసా సాయం 5000 రూపాయలు ఉంటే ఈ సారి ఎకరానికి యేడాదికి 12 వేల రూపాయలకు పెంచామని, ఏటా 20 వేల కోట్లను రైతు భరోసా ను 70 లక్షల మంది రైతులకు చంద్రవంచ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు ఉందని, అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచి అర్హులైన ప్రతి రైతు కు ఎకరాకు 6 వేల చొప్పున వారి ఖాతాలో జమ అవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర రైతాంగం చంద్రవంచ వైపు చూస్తోందన్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో గిరిజనులు, ఆదివాసులు, భూమిలేని నిరుపేదలు అన్ని భూములు ఉన్న వారికే ఇస్తున్నారని, తమకు ఏమీ ఇవ్వడం లేదని భూమి లేని పేదలు తన దృష్టికి తీసుకు వచ్చారని, ఈ విషయంలో తమ మంత్రులతో చర్చించి రైతు ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి యేడాది 12 వేల రూపాయలను చెల్లిస్తామని, ఈ కార్యక్రమం ద్వారా 10 లక్షల నిరుపేద భూమిలేని కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని, 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, అప్పట్లో ఒక్క కొడంగల్ లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగాం అన్నారు. కొడంగల్ కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్ కు కడుపు మండి సీబీసీఐడీ విచారణ వేశారని సీఎం ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. మార్చి 31 వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని వెల్లడించారు. కొడంగల్ లో ప్రతి పేదవాడిని ఇంటిని వాడిని చేసే బాధ్యత మీ సోదరుడి గా తీసుకుంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వచ్చే నాలుగేళ్లలో 15 నుంచి 20 వేల ఇళ్లు కొడంగల్ లో ఇస్తామని ప్రకటించారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ కు, అమెరికాలో చదివి వచ్చిన కేటీఆర్ కు కనీసం పేదలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేకపోయిందని విమర్శలు చేశారు. రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించాం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తాం అన్నారాయన. రేషన్ కార్డు పేదవాడి గుర్తింపు.. గత పదేళ్లు గా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. గ్రామ సభ లు పెట్టి అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నామని, గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులను చూశారా? ప్రజలకు జవాబు దారితనం ఉండాలనే అధికారులను గ్రామాలకు పంపించామని, అధికారులే కాదు ప్రజల దగ్గరే ఈ రోజు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారు.. ప్రజలే రాజులు, పాలకులు అన్నారు. సి ఎస్ నుంచి రాష్ట్ర, జిల్లా అధికారులు చంద్రవంచ కు వచ్చారని, ఇదే తమ ప్రజాపాలన అని, ప్రభుత్వంలో ముఖ్యమంత్రైనా , మంత్రైనా ప్రజల దగ్గరకే వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చాం అని తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటాం..వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తాం.. ఫామ్ హౌస్ లో ఉండి గడీలు కట్టుకొని పాలన చేస్తామంటే కుదరదన్నారు. గ్రామసభల్లో అక్కడక్కడ కావాలనే కొందరు గందరగోళం సృష్టిస్తున్నారు.. కొంతమందిని ఉసిగొల్పి చిల్లర మల్లర పంచాయతీలు పెడుతున్నారని మండిపడ్డారు. తాము చెప్పింది చేసి చూపిస్తాం అన్నారు. కాళేశ్వరం కూలిపోయినా ఒక కోటి యాభై ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి, సన్న వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పదేళ్లు అయినా పాలమూరు రంగారెడ్డి పూర్తి కాలేదు.. కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకం మొదలు కాలేదని, కృష్ణా జలాలను కొడంగల్ తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే కాళ్ల లో కట్టే పెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. గత పాలకులు ఫామ్ హౌస్ లు, వాళ్ల సంపాదన తప్ప ప్రజల గురించి పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి అయితే వాళ్ల మనుగడ ఉండదని అడ్డు పడుతున్నారన్నారు. 13 నెలల్లో ఒక్క రోజైనా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదనీ, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ రాకపోతే ఏమనాలి..ఆయనకు బాధ్యత లేదా..?. బాధ్యత లేకపోతే ఆయనకు పదవి ఎందుకు ..? అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలను ఆదుకోవాలని 1300 ఎకరాల భూసేకరణ చేస్తే అధికారులపైన దాడులు చేపించారన్నారు. ఎప్పటికీ మనం వెనుకబడే ఉండాలా..? కొడంగల్ యువకులు ఇంకా లుంగీలు కట్టుకొని బస్టాండుల్లో తిరగాలా..? కొడంగల్ కు మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ , జూనియర్ కాలేజీలు వద్దా? ప్రశ్నించారు. కేసీఆర్, ఆయన మనుషులు కొడంగల్ అభివృద్ధి కి అడ్డుపడుతున్నారని విమర్శించారు. మీ ఇంట్లో అందరూ పదవులు తీసుకున్నారు...ఏ పదవులు తీసుకోకుండా మా కుటుంబ సభ్యులు ప్రజల కోసం సేవ చేస్తూ.. మా కుటుంబసభ్యులు నాకు అండగా ఉంటే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని కేటీఆర్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నేను ..నా కుటుంబంలో ఎవరికైనా పదవి ఇచ్చానా..?. మా కుటుంబ సభ్యులు నిస్వార్థంగా పనిచేస్తుంటే కేసీఆర్ కుటుంబం తప్పుపడుతుందని చెప్పారు. దోపిడికి మీలాగా మేం పోటీ పడమని, కష్టాల్లో ప్రజలకు తోడుగా నిలబడే నాయకత్వం మాది.. దోచుకునే నీతి మీది.. అని కేసిఆర్, కేటీఆర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు నా కుటుంబం లేదని చెబుతూ...నియోజకవర్గం అభివృద్ధి కోసం సొంతంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టానని, కోస్గి బస్టాండ్ నిర్మాణానికి తన సొంత స్థలం ఇచ్చానని ముఖ్యమంత్రి తెలిపారు. కొండంగల్ నియోజకవర్గం నుంచి నాలుగు పథకాలు రాష్ట్రానికి అంకితం ఇస్తున్నాం... ప్రతి లబ్దిదారుడికి మార్చి 31 నాటికి పథకాలన్నీ అమలు అవుతాయి...22,500 కోట్ల తో 4 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం.. వ్యవసాయ యోగమైన భూములకు మార్చి 31 లోపు 10 వేల కోట్లు రైతులకు ఇస్తాం.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భాగంగా 10 లక్షల కుటుంబాలకు 6 వేల రూపాయలు అందిస్తాం.. వలస పోయిన కుటుంబాలు కూడా సొంతూరులో రేషన్ కార్డులు తీసుకోవాలని సీఎం కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దావోస్ నుంచి లక్షా డైబ్బై ఎనిమిది వేలకోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చామని ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. నిండు మనసుతో కొడంగల్ ప్రజలు అండగా నిలబడితే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అలాగే రాజకీయాలకు అతీతంగా కొడంగల్ ను అభివృద్ధి చేసుకుందామన్నారు. పదేళ్లలోపు కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మన మాట.. మన బాట.. అభివృద్ధి, సంక్షేమమే అని సీఎం పునరుద్ఘాటించారు. అంతకు ముందు సిఎస్ శాంత కుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఈ రోజు నాలుగు కొత్త పథకాలను చంద్రవంచలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని, చివరి లబ్ధిదారుల వరకు పథకాలు అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12800 గ్రామసభలు, 3485 వార్డు సభలు విజయవంతంగా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలమ్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర సివిల్ కాల్ కార్యదర్శి చౌహన్, అగ్రికల్చర్ ఏడి విజయకుమార్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డిఓ రామచంద్ర, గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కోస్గి మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ చేసిందేమీ లేదు

**బెంగళూరు (నినాదం):** దేశ స్వాతంత్ర్యం కోసం కానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం కానీ బీజేపీ చేసిందేమీ లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. రిపబ్లిక్ డే సందర్భంగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకావిష్కరణ అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చిందీ, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించిందీ కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. "ఇటీవల పలువురు నేతలు ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యాంగాన్ని అవమానించిన తీరు బాధాకరం. భారత రాజ్యాంగ నిర్మాతపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. అప్పుడు నేను పార్లమెంటులోనే ఉన్నాను. మీరు అంబేద్కర్ నామజపం చేస్తున్నారు..భగవంతుడి జపం చేస్తే స్వర్గంలో చోటైనా దక్కుతుందని అమిత్‌షా మాట్లాడారు. వీళ్లు దేశ స్వాంతత్రానికి గానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం చేసిందేమీ లేదు" అని ఖర్గే అన్నారు. రిపబ్లిక్ డే ప్రాధాన్యతను ఖర్గే వివరిస్తూ, రాజ్యాంగానికి దేశప్రజలంతా కట్టుబడి ఉంటాలని, కానీ కొన్ని కారణాల వల్ల రాజ్యాంగ విలువలన్నింటినీ బీజేపీ సారథ్యంలోని కేంద్రం తుంగలోకి తొక్కిందని అన్నారు. పౌరుల హక్కులు, ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగ ప్రసాదించిన స్వేచ్ఛను దిగజార్చారని విమర్శించారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను మారుస్తామని ప్రధాని మోదీ చెబుతున్నప్పటికీ 5వ స్థానం నుంచి కదలడం లేదని అన్నారు. యూపీఏ హయాంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని ఐదో స్థానానికి నెట్టేశారని విమర్శించారు. బడా వ్యాపారులు, శక్తివంతులకు గరిష్ట ప్రయోజనాలు చేకూరుస్తూ పేదలను పట్టించుకోవడం లేదని అన్నారు. "జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్" నినాదాన్ని కార్యకర్తలందరూ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

## వంటగదిలో ఎలుకలు, బొద్దింకలు

సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు అధికారులు మాదాపూర్ (ఖానా మెట్ )లోని చైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘిం చి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్ , ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్ లో తొమ్మిది కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది. వేడుకల్లో భాగంగా ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుబియాంతో ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారు సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరిగిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎప్పటిలాగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ పరేడ్‌లో ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఏటికొప్పాక బొమ్మల శకటం మాత్రం ఈ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణ కర్రతో తయారు చేసే ఈ ఏటికొప్పాక బొమ్మలు.. ఆంధ్రప్రదేశ్ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన సంగతి అందరికి తెలిసిందే. ఈ బొమ్మలను చూసి దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం పులకించారు. ఇక టీ–90 భీష్మ ట్యాంక్, బ్రహ్మోస్ క్షిపణి వంటి అత్యాధునిక సైనిక హార్డ్‌వేర్‌లతో పాటు స్వదేశీ తయారీ యుద్ధ ట్యాంకులు, విమానాలను సైతం ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. అలాగే ఈ వేడుకల సందర్భంగా ఎంఐ 17 వీ 5 హెలికాప్టర్లను ప్రదర్శించారు. 129 హెలికాప్టర్ యూనిట్‌కు చెందిన ఈ హెలికాప్టర్లు కర్తవ్యపథ్ మీదుగా జెండాలతో విహరించి..

అందరిని ఆకట్టుకొన్నాయి. ఇక ఈ ఏడాది 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' (సువర్ణ భారతం: వార సత్వం, అభివృద్ధి) థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్‌ను నిర్వహించారు. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. ఇవి కాకుండా అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చా రు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ఈ ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు. జనవరి 29వ తేదీన విజయ్ చౌక్‌లో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంతో ఈ రిపబ్లిక్ వేడు కలు ముగియనున్నాయి. యాంటీ డ్రోన్ వ్యవస్థలు, ఆర్మీ హెలికాప్టర్లు, భద్రతా సిబ్బంది ఈ పరేడ్‌ను డేగ కన్నుతో గస్తీని నిర్వహించాయి.

## రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు

**హైదరాబాద్,(నినాదం):** నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయమని అన్నారు. ఇది రాష్ట్రాల హక్కులను హరించడమేనని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత రాజ్యాంగం పై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పనితీరు ఉందన్నారు. కింది స్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ, బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి మీకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వము అని మాట్లాడుతున్నారు. రాజ్యాంగంలో ఉన్న ఫెడరల్ స్ఫూర్తి ఏమైనట్లు అని సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వాటికి లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతు న్నాడు. దేశమంతా తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడాలి అని అంటున్నారు. నేను ఆయనను తెలంగాణకు స్వాగతిస్తున్నా.. మీరు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు. మీరు చెబుతున్న రాజ్యాంగాన్ని ముందు తెలంగాణలో కాపాడాలని హితవు పలికారు. కొన్ని నెలల క్రితం ఆసిఫాబాద్‌లో మతకల్లోలాలు జరిగి వందలాది మంది నిరాశ్రులయ్యారు. వాళ్ల గురించి ఒక్క నాయకుడు కూడా మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్‌లో నెలల తరబడి ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి వాళ్లకు ఎలాంటి ఆర్థిక సహాయం గానీ నష్టపరిహారం కానీ అందలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు కనీసం వాళ్లను పరామర్శించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కనీసం అటు వైపు చూడలేదన్నారు. రాజ్యాంగ విలువలని తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సందర్భంలో విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడాన్ని కవిత అభినందించారు.

### వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్
## సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి

నేటికి 76 సంవత్సరాలైనా సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సచివాలయంలో సీఎస్ విజయానంద్ జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం వేడుకలను భిన్నత్వంలో ఏకత్వంలా ఘనంగా జరుపుకుందామని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ట్విటర్‌లో పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా ఉందామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సంబురాల వేళ కేంద్ర ప్రభుత్వం శనివారం నాడు పద్మ పురస్కారాలు ప్రకటించింది. పలు రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్ర సర్కార్ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పద్మభూషణ్ అవార్డు పొందిన హీరో నందమూరి బాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగించారని ప్రశంసించారు. సినిమా, రాజకీయ, సేవా రంగాల్లో బాలయ్య అంకితభావం, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి పని చేశారని ఉద్ఘాటించారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా చేసిన సేవలు కూడా వెలకట్టలేనివని చంద్రబాబు ప్రశంసించారు. పద్మభూషణ్ అవార్డుకు బాలకృష్ణ పూర్తిగా అర్హుడని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏఐజి హాస్పిటల్ చైర్మన్, ఫౌండర్, ప్రసిద్ధ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డికి పద్మ విభూషణ్ ప్రకటించడం పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా నందమూరి బాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభినందించారు. ఏపీకి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలను గవర్నర్ అభినందించారు సాహిత్యం, విద్య విభాగంలో కేఎల్ కృష్ణ, కళా విభాగంలో మాడుగుల నాగఫణి శర్మ, వాదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి విభాగంలో.. సాహిత్యం, విద్య మరియు కళ విభాగంలో మిరియాల అప్పారావు (మరణానంతరం) కుటుంబ సభ్యులు. అవార్డు గ్రహీతలు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో చేసిన అద్భుతమైన కృషి, ప్రజాసేవలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అత్యున్నత సత్కారం లభించడం చాలా గర్వకారణం. ఆయనకు ఈ గౌరవం దక్కడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం," అని మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో బాలకృష్ణ భవిష్యత్తు మరింత విజయవంతం కావాలని, ఆయన మరిన్ని పురస్కారాలు అందుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

## ఢిల్లీ ప్రజలకు రెండు నమూనాలు

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ఐదేళ్లలో సుమారు 400 నుంచి 500 మంది ధనవంతులైన స్నేహితులకు పది లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఏ మోడల్‌ను ఎంచుకుంటారో అన్నది ఢిల్లీ ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. 'ఢిల్లీ ప్రజలకు రెండు నమూనాలు ఉన్నాయి. మొదటిది కేజ్రీవాల్ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేస్తారు. రెండవది బీజేపీ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బు ధనవంతులైన వారి స్నేహితుల జేబుల్లోకి వెళ్తుంది. ఇప్పుడు ప్రజలు ఏ నమూనాను ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా, ఆప్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఢిల్లీ ప్రజలు నెలకు రూ.25,000 వరకు ప్రయోజనాలను పొందుతున్నారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అయితే బీజేపీ అధికారంలోకి వస్తే వారి నమూనాకు విరుద్ధం కాబట్టి అన్ని సంక్షేమ పథకాలను నిలిపివేస్తారని అన్నారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

## ఎర్రగుంట తండాలో లాఠీచార్జ్

**హైదరాబాద్, (నినాదం):** జనగామ జిల్లా ఎర్రగుంట తండాలో జరిగిన లాఠీచార్జ్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. లాఠీలు విరిగేలా, రక్తాలు వచ్చేలా పోలీసులు విరుచుకుపడటం దారుణమని మండిపడ్డారు. మాజీ సర్పంచ్, 8 మంది వార్డు సభ్యులపై పోలీసులు నిరంకుశంగా దాడి చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజాపీడనం అని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమై, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై అణచివేత రాజకీయాలు కొనసాగిస్తోందని మండిపడ్డారు. హామీలు అడిగితే లాఠీచార్జ్, ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఎంతకాలం పోలీస్ పహారాలతో ప్రభుత్వం నడపాలని చూస్తున్నారని నిలదీశారు. తక్షణమే అరెస్టు చేసిన ఎమ్మెల్యే, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులను విడుదల చేయాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరబోతుంది
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట మండలం కేటీ అన్నారం గ్రామంలో నిర్వహించిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సూర్యాపేట గుంటకండ్ల జగదీష్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ కలిసి ఎన్నుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు . పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశలవారీగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 22 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేశామని సాగు చేయు ప్రతి ఎకరానికి రైతుభరోసా కింద పన్నెండు వేల రూపాయలను నేటి నుండి ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరబోతుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేద రైతు కూలీలకు తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి రెండు విడుదలలో 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని గుర్తు చేశారు. ఎలాంటి పైరవీలకి ఆస్కారం లేకుండా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయుటలో ప్రతి ఒక్క అధికారి నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. అనంతరం కేటీ అన్నారం గ్రామంలో 123 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు 104 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.

## దమ్మపేట పోలీస్‌స్టేషన్లో ఘనంగా గణతంత్ర వేడుకలు





**దమ్మపేట, జనవరి 26(నినాదం న్యూస్):** దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఆదివారం ఎస్సై ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి రాజ్యాంగ చట్టానికి, నేటి పరిస్థితులకు నేరాలకు సంబంధించిన అటువంటి శిక్షలకు తగ్గట్టుగానే రాజ్యాంగంలో చట్టానికి వ్యత్యాసాలు ఏర్పడ్డాయని దానికి అనుగుణంగానే నేటి పోలీసు వ్యవస్థ నడుచుకోవాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. 1950 సంవత్సరం జనవరి 26 భారత రాజ్యాంగం అధికారికంగా అమలులోకి వచ్చిన రోజని, దీన్ని పురస్కరించుకొని గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, పోలీస్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, జనవరి 26( నినాదం న్యూస్):** రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా గ్రామం వద్ద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి, స్థానిక రైతులతో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రైతులు సహాకారం ఇచ్చి పైప్ లైన్ వేయడానికి ఎంత త్వరగా ముందుకు వస్తే రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలోని 6వ ,8వ డివిజన్ల లో స్థానిక డివిజన్ కార్పొరేటర్లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓవర్ లాప్ పార్క్ నె.01 అభివృద్ధి ప్రారంభం,సిరి బాలాజీ టవర్స్ లో సీసీ రోడ్ శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్యవాణి,సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు దిక్సూచి తెలంగాణ..





- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం రాంపురం, గణపురం మండలం బుర్రకాయలపల్లి గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణి కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు వంటి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు.

**సంక్షేమ పథకాల అమలు శుభపరిణామమే**
**- ఐత ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్**

13 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఒకే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం శుభపరిణామని, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ఎ ఐత ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**
**- రాహుల్ శర్మ, జిల్లా కలెక్టర్**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 16 నుండి 20 వరకు జరిగిన క్షేత్రస్థాయి విచారణ, తదుపరి 21 నుండి 24 వరకు జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేని వ్యక్తులు నుండి దరకాస్తులు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలు మంజూరు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహసిల్దారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శమండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం

- పేదలకు త్వరలో రేషన్ క్రింద ఉచితంగా సన్నబియ్యం సరఫరా..
- రఘునాథపాలెం మండలం మల్లెపల్లిలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం, జనవరి26( నినాదం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం మల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆర్థికంగా బలంగా ఉన్న వారికి కాకుండా పేద ప్రజలకు చేరాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తికి పథకం రాకుండా ఉండవద్దని, అదే సమయంలో అనర్హులకు చేరవద్దని, గ్రామ సభల ద్వారా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరగాలని అన్నారు. మన జిల్లాలో కష్టపడి పని చేసే అధికారులు ఉన్నారని, ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేందుకు అర్ధరాత్రి వరకు కలెక్టర్, పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో అధికారులు ప్రభుత్వ సిబ్బంది, పోలీసులు చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు సక్రమంగా పని చేస్తున్నారని ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, ఆ పేరు నిలబెట్టుకోవాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం ఉగాది నాటికి పూర్తి చేయాలని, మండల రైతాంగం పైప్ లైన్ పనులకు ఎక్కడ ఆటంకం కల్గించవద్దని అన్నారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో 38 కోట్లతో మౌళిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిసిఎస్ఓ చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

- జెండా ఆవిష్కరించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 26 (నినాదం న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కాలనీవాసులు, జిహెచ్ఎంసి స్వచ్ఛత సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకపక్క పరిశుభ్రత...మరోపక్క చెత్త వెదజల్లుతారా..

- తీరు మారకుంటే చర్యలు తప్పవు..
- జీహెచ్ఎంసీ వాహనదారులను హెచ్చరించిన డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, జనవరి 26 (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తార్నాక క్యాంప్ కార్యాలయానికి వెళ్తుండగా తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై జిహెచ్ఎంసి చెత్త సేకరణ వాహనం నుండి చెత్త రోడ్డుపై పడుతుండడం, దుర్వాసన రావడాన్ని గమనించారు. వెంటనే వాహనాన్ని ఆపి డ్రైవర్‌ను తీవ్రంగా మందలించారు. ఒక పక్క పరిసరాలను శుభ్రం చేస్తుంటే మరోపక్క నిర్లక్షంగా చెత్తను తీసుకెళ్లడం ఏమిటని నిలదీశారు. చెత్తను తరలించే విధానం ఇదేనా అంటూ ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి నిర్లక్ష్యం వల్ల నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ కార్మికుల కష్టాన్ని వృథా చేస్తున్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా భారతీయ సంవిధాన్ విజయోత్సవాలు






**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) :** భారతీయ సంవిధాన్ విజయోత్సవ్ ఉత్సవాలను భారత రాజ్యాంగం అమలు అయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నిజామాబాద్ పట్టణంలోని ఐదవ డివిజన్ బోర్గం(పి) లో పాత గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద సంవిధాన్ విజయోత్సవ్ ఉత్సవాలను భారతీయ సంవిధానం ప్రచారక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంవిధాన్ ప్రచారక్ దళ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటా రాజ్యాంగం గుండె గుండెకు రాజ్యాంగం అని నినాదాలు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ సంవిధాన్ విజయోత్సవ ఉత్సవాలను నిరంతరం జరపాలని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలు అణిచివేతకు గురవుతున్నారని అదే సందర్భంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభ చైర్మన్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ కమిటీకి డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని నియమిస్తూ భారత రాజ్యాంగం ను రచించాలని రాజ్యాంగ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దాదాపు రెండు సంవత్సరాల 11 నెలల 11 రోజులు కష్టపడి భారత రాజ్యాంగాన్ని రాసి 1949 వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ యందు సమర్పించారు. తద్వారా జనవరి ఒకటి 1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను వినియోగించుకుంటున్నారని అలాగే స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ లీడర్లు గుండు బ్రహ్మయ్య, బట్టు కమల, అజినీ నాగమణి మరియు పండరి, సురేష్, ప్రతాప్, చిట్టి కృష్ణవేణి, గంగవ్వ, సావిత్రి, సరస్వతి, సాయి, దుర్గాప్రసాద్, తులసి, లక్ష్మి నవనాథ్ గోబిశెట్టి అనిత దశరథం మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## అందరి సహకారంతో.. మేడ్చల్ జిల్లా అభివృద్ధి

- గణతంత్ర దినోత్సవ సందర్బంగా కలెక్టర్ గౌతమ్ పోట్రు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి26 (నినాదం న్యూస్):** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ గౌతమ్ జాతీయ జెండాను ఎగిరేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు., ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్ గౌతమ్ ప్రసంగించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని, మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ సందర్భంగా అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్పేటలోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టరు తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ గౌతమ్ ప్రశంసాపత్రాలను అందచేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, , జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా కలెక్టరేట్ ఏఓ రాంమోహన్రావు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**కొడంగల్, జనవరి26 (నినాదం న్యూస్):** అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లు అన్నారు, కోడంగల్ మండలం లోని అన్నారం గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల మంజూరు పత్రాలను ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డులది నిరంతర ప్రక్రియని జాబితాలో లేని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి వారికి కూడా విడతల వారీగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, సంక్షేమ పథకాలు అమలులో అర్హులను గుర్తించడం జరిగిందని ఇంకెవరైనా అర్హులు జాబితాలో లేనట్లయితే తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు, రైతు భరోసాలో కేవలం గుట్టలు వెంచర్లు చేసిన భూమిని మాత్రమే తొలగించబడిందని, వ్యవసాయానికి యోగ్యత ఉన్న అన్నిటికి రైతు భరోసా వస్తుందన్నారు, అర్హులకే సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామంలోని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్. మండల తహసిల్దార్ విజయకుమార్. ఎంపీడీవో ఉషశ్రీ. ఏడిఏ శంకర్ రాథోడ్, ఎంపీవో జైపాల్ రెడ్డి. ఏవో పూజ. తదితరులు పాల్గొన్నారు.

## నృత్యపోటీలో విజేతలకు బహుమతి ప్రధానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26(నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజు పట్టణం లోని కృష్ణ గోకులం పాఠశాలలో నిర్వహించిన దేశ భక్తి నృత్యం పోటీలలో గెలుపు పొందిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బహుమతులను అందించారు. అంతకు ముందు పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు దేశ రాజ్యాంగం సావరిన్ సోషలిస్ట్ సెక్యులర్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రజల కోసం న్యాయం, సమానత్వం, స్వేఛ్చను కల్పిస్తుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ సౌదృత్వన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాదేవి, కోశాధికారి సంపత్ ధరక్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## భూగోళ అందాల అన్వేషణలు

# చూసిన వారికి చూసినంత


***సౌర కుటుంబంలో భూగోళం ఒక ప్రత్యేక గ్రహం. జీవకోటి, నీటి ఊటల సంపదల నెలవు భూమాత. ధరిణిపై అత్యద్భుతాలు ఎన్నో, చూసే అవకాశాలు లేనివి ఎన్నో. "చూడగలిగిన వారికి చూసినంత" కనుల విందును వడ్డిస్తుంది నేల తల్లి. పారే సెలయేర్లు, నీలి సముద్రాలు అలల హొయలు. హరిత తివాచీలా పరిచినట్లు చెట్టు చేమలు. అపూర్వ మానవ కట్టడాలు, ఊహకందని సముద్ర జలాల పొట్టన దాగిన వింత జీవులు. జీవితాంతం చూసినా ఇంకా చూడాల్సినవే అధికం.***



**భౌగోళిక రహస్యాలు, అద్భుతాలను అన్వేషిస్తూ ఆసాంతం ఆశ్వాదిద్దాం:** అలాంటి భౌగోళిక సహజ, చారిత్రక, మానవ సంబంధమైన అసంఖ్యాక అంశాలను పిల్లలకు, పెద్దలకు, విద్యావేత్తలకు, చారిత్రక నిపుణులకు, పర్యాటకులకు, అన్వేషులకు అవగాహన పరచడానికి ప్రతి ఏట 27 జనవరి రోజున "జాతీయ భౌగోళిక దినోత్సవం(నేషనల్ జియోగ్రాఫిక్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 27 జనవరి 1888న "జాతీయ భౌగోళిక సంఘం" ఏర్పడడంతో పాటు అదే రోజు "జాతీయ భౌగో ళిక మ్యాగజీన్" ప్రారంభమైన నేపథ్యానికి గుర్తుగా 27 జనవరిన ఈ దినోత్సవం నిర్వహిం చడం ఆనవాయితీగా మారింది. జాతీయ భౌగో ళిక దినం–2025 ఇతివృత్తంగా "రహస్యాల అన్వేషణ : భూగోళంపై దాగిన అద్భుతాల ఆవిష్కరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిం చడం జరుగుతున్నది. ఇప్పటి వరకు మనం చూడని, చూడలేని పర్యావరణ ప్రత్యేకతలు, అరుదైన జీవజాతులు, సాంస్కృతిక ఆచారవ్యవహారాలను చూసి, తరించి, జ్ఞానం పొంది జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి కృషి చేయాలనే అవగాహనను ప్రచారం చేయడమే ఈ దినోత్సవ ప్రత్యేకత అని అర్థం చేసుకోవాలి. జాతీయ భౌగోళిక దినం వేదికగా మ్యూజియమ్‌ల సందర్శనం, వైజ్ఞానిక శాస్త్ర పరిజ్ఞానం, ప్రకృతి అందాల వేట, చారిత్రక ప్రదేశాల పరిచయం, మానవ వైవిధ్య సంస్కృతి సంప్రదాయాలను చర్చించడంతో పాటు చరిత్రకారులు, ప్రముఖ ఫోటోగ్రాఫర్లు, సాహసికులు, శాస్త్రవేత్తలను సముచితంగా సన్మానించడం లాంటి కార్యక్రమాలు జరగాలి. భౌగోళిక అద్భుతాలను నిరంతరం ఆవిష్కరిస్తున్న అన్వేషులను ఆరాదిద్దాం, వీలు చేసుకొని, టైమ్ చూసుకొని భౌగోళిక రహస్యాల గుట్టు విప్పుదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# సుదీర్ఘ రాజకీయ అనుభవ దాలి వెంకట్రామన్



ఆర్. వెంకట్ రామన్ గా చిర పరిచితులయిన రామస్వామి వెంకట్రామన్, తమిళ నాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, న్యాయవాది, భారత మాజీ రాష్ట్రపతి (1987 నుండి 1992) 1910 డిసెంబర్ 4న తమిళనాడు లోని తంజావూరు సమీపంలోని పట్టుకోట్టైలో జన్మించారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో న్యాయ శాస్త్రం అభ్యసించి 1935లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. వెంకట్రామన్ 1950లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా తాత్కాలిక పార్లమెంటుకు ఎన్నికయ్యారు. వెంకట్రామన్ 1952 నుండి 1957 వరకు మరియు 1977 నుండి లోక్ సభ సభ్యులుగా ఉన్నారు. 1957 నుండి 1967 వరకు తమిళనాడు రాష్ట్రానికి పారిశ్రామిక, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వెంకట్రా మన్ కేంద్ర ప్రభుత్వంలో చేరి ఆర్థిక, పరిశ్రమల శాఖ (1980–82) మరియు రక్షణ శాఖ మంత్రిగా (1982–84) పనిచేశారు. అయన ఆర్థిక మంత్రిగా పని చేస్తూ, 1980 –81, 1981–82 ఆర్థిక సంవత్స రాలకు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. 1984–87 లో భారత ఉప రాష్ట్రపతిగా పనిచేసిన తరువాత, 1987 జూలైలో రాష్ట్రపతి పదవికి ఎన్నిక కాబడ్డారు. జూలై 25, 1987 నుండి జూలై 25, 1992 వరకు దేశ ప్రథమ పౌరునిగా ఉన్నారు. 1987 – 92 మధ్య రాష్ట్రపతిగా పని చేసిన ఆర్ వెంకట్రామన్ హయాంలోనే సంకీర్ణ ప్రభుత్వాల పాలన మొదలైంది. రాజీవ్‌గాంధీ 1989 ఎన్నికల్లో పరాజయం పాలు కాగా వి.పి.సింగ్ ప్రధాని అయ్యారు. ఆయన ప్రభుత్వం పతనం కావడంతో చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం విశేషం. ఆ ప్రభుత్వం కూడా పడిపోవడంతో 1991లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో పి.వి. నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. దక్షిణాది రాష్ట్రాల నాయకులు ఈ అత్యున్నత రాజ్యాంగ పదవిని అందుకుని తమ తమ ముద్రలు వేశారు. తమిళనాడు నుంచి ఏకంగా ముగ్గురు (సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకట్రామన్, అబ్దుల్ కలాం) ఎన్నికయ్యారు. కేరళ నుండి కే. ఆర్.నారాయణన్ తొలి దళిత రాష్ట్రపతికి రాష్ట్రపతి భవన్ లో అడుగు పెట్టారు. కాగా ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ నుండి నీలం సంజీవరెడ్డి రెండు సార్లు దేశ అత్యున్నత పదవికి పోటీ చేసి ఒక్కసారి విజయం సాధించారు. వెంకట రామన్ రచనల్లో ప్రసిద్ధి చెందినది "మై ప్రెసిడెన్సియల్ ఇయర్స్". వెంకట రామన్ 98 సంవత్స రాల వయసులో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. అవయవాల వైఫల్యం కారణంగా 2009 జనవరి 27న న్యూఢిల్లీలోని ఆర్మీ రీసెర్చ్ అండ్ రిఫరల్ హాస్పిటల్ లో మరణించారు.<




# మేడారం జాతర సాహసానికి ప్రతీక

ఏడు వందల యేండ్ల నాటి జానపదుల జాతర మట్టి మనుషులకు పోరాటా పటిమను నేర్పిన నేల ఆనాటి పాలకుల అరాచకాలకు ఎదురు నిలిచిన వనరాణుల దిక్సూచి సమ్మక్క సారక్క సారథ్యంలో కదిలిన పోరాట యోధుల జ్వాలిక అడవి బిడ్డలకు యుద్ధం నేర్పిన దార్శనికత రాజును ధిక్కరించిన గొంతుల కలయిక కాకతీయులకు కనువిప్పు కలిగేలా చేసిన న్యాయ పోరాటపు చతురత ప్రతాపరుద్రుడి సైన్యాన్ని పరుగెత్తించిన వీరత్వపు వేదిక అంగరంగవైభవంగా మురిసిపోయే చిలుకలగుట్ట వేడుక చీమలా పుట్టాలోలే చిన్న పెద్ద ఒక్కటై ఆనందంగా జరుపుకునే పండుగ గద్దెలే గర్భగుడువలే వెలుగుతున్న మహనీయమైన దీపికా బెల్లాన్ని బంగారంగా భావించే భక్తుల ప్రేమ గల జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన మాహ కుంభమేళా మాఘ శుద్ధ పౌర్ణమి వీరవనితలకు ఇష్టమైన రోజు యింకాగోల్కొండ నుండి పయనం అయ్యేను పగిడిద్దరాజు కన్నెపల్లె నుండి డబ్బు,చప్పుల్లతో బయలుదేరెను సారలమ్మ కొండాయి నుండి కోటి కాంతుల వెలుగుల్లో వచ్చేను గోవిందా రాజు కుంకుమ భరణి రూపంలో సమ్మక్క భక్తులకు కొంగుబంగారం అయ్యేను. సమ్మక్క సారక్క గద్దెను చేరిన సమయాన ఓడి బియ్యం మొక్కులతో భక్తజనం పరవశించేను ఎదురుకోళ్లతో మనసులో కోరికలు అమ్మలకు అప్పజెప్పుకొనెను సమ్మక్క సారలమ్మ యుద్ధనీతి నేటి మహిళాలోకానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ సమయస్ఫూర్తి తరాలు మరువని ఘనకీర్తి వీరవనితలు మహాశక్తి దైవాలుగా కొలువబడుతున్న గొప్ప విలక్షణ సంస్కృతికి నాంది. ఫిబ్రవరి మొదటి వారంలో మేడారం మినీ జాతర సందర్భంగా ప్రచురించగలరని మనవి

వంశీకృష్ణ గౌడ్.బండి రంగయ్యపల్లి, రేగొండ జయశంకర్ భూపాలపల్లి జిల్లా 9550837962


## తెలంగాణ తొలి తరం

# ఉద్యమ కారుడు కేశవరావు జాదవ్

**కేశవరావు జాదవ్ (జనవరి 27, 1933 - జూన్ 16, 2018) తెలంగా ణ ప్రత్యేక రాష్ట్ర తొలి ప్రతిపాద కులలో ఒకరైన ప్రముఖ సీనియర్ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కేశవ రావు జాదవ్. తెలంగాణ సాయుధ పోరాటం, ముల్కీ ఉద్యమం, జై తెలంగాణ పోరాటంతో పాటు తెలంగాణ తొలి, మలి దశ ఉద్య మాలలో చురుగ్గా పాల్గొన్న నిఖార్సయిన నాయకుడు. తొలి తరం తెలంగాణ ఉద్యమ కారునిగా, అణగారిన వర్గాల పక్షపాతిగా, పౌరహక్కుల సంఘం నేతగా గుర్తింపు పొందాడు.**

పత్రికా రచయితగా, సంపాదకునిగా, చరిత్రకారుని గా, కవిగా, హక్కుల ఉద్యమకారునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా, 'లోహియా విచార్ మంచ్' స్థాపకు నిగా, 'సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితి' స్థాపకునిగా, సోషలి స్టు ఉద్యమ నాయకునిగా ఆయన కృషి, పట్టుదల, అకుంఠిత కార్య దీక్ష, రాజీలేని పోరాట పటిమ మరవ లేనివి.

కేశవరావు జాదవ్ 1933, జనవరి 27న శంకర్‌రావు, అమృత దంపతులకు హైదరాబాదు పాత బస్తీ లోని హుస్సేనీ ఆలంలో జన్మించాడు. ఎమర్జెన్సీలో హైదరాబాద్‌లో మొట్ట మొదటి అరెస్టు జాదవ్ దే కావడం గమనార్హం. 1952 నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమాన్ని నిర్వహించిన వారిలో ప్రముఖుడైన కేశవరావు 1975 ఎమర్జెన్సీ సమయంలో 18 నెలలపాటు జైలు జీవితాన్ని అనుభవించాడు. తెలం గాణ పోరాటంలో 1960, 70 దశకా ల్లో విశేషమైన పాత్ర పోషించిన ఆయన, తెలంగాణ ప్రజలకు జరిగి న అన్యాయాన్ని ఎత్తి చూపుతూ, ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను సంఘటితం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించాడు. ఒలింపస్' అనే పత్రికను తెలంగాణ ఉద్యమానికి, విద్యార్థుల కార్యక్రమాలకు బాసటగా నిలుస్తూ వెలువరిం చాడు. 1969 ఉద్యమంలో క్రియా శీలకంగా పని చేశాడు. 1952 ముల్కీ ఉద్యమం నుంచి పోరాటం మొదలై, ఉపాధ్యాయ ఉద్యమా లలో భాగస్వామి అయినాడు. 2006లో తెలంగాణ జన ఐక్య కార్యాచరణ సమితి, 2008లో తెలంగాణ జన పరిషత్‌లో కీలక పాత్ర పోషించాడు. టు వర్డ్స్ మ్యాన్ కైండ్ (ఇంగ్లీషు), యువ పోరాటం (హిందీ) పత్రికలను నడి పాడు. భాషా సమస్య, మార్క్స్– గాంధీ– సోషలిజం (ఇంగ్లిష్), లోహి యా ఇన్ పార్లమెంట్ పుస్తకాలను వెలువరిం చాడు. నక్సల్స్ కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చలలో కీలక భూమిక పోషించాడు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్‌కు కేశవరావు నాయ కత్వం వహించాడు. తెలంగాణ మలి దశ ఉద్యమం లోనూ జేఏసీ ద్వారా జయ శంకర్, కోదండ రామ్‌తో కలిసి కేశ వరావు జాదవ్ పని చేశాడు. ఆయన పౌరహక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జన పరిషత్ కన్వీనర్‌గా బాధ్యత లు నిర్వర్తించాడు. సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరుడిగా జాదవ్‌కు గుర్తింపు ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీషు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన కేశవరావు జాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశాడు. తెలంగాణ ప్రజలకు జరిగిన సవతి తల్లి ప్రేమను ఎదిరించాడు. నిరసించాడు. ఒకనాడు నైజాం ఏలుబడిలో ప్రాంతీయులకు ఇంగ్లీష్ భాష రాదని ఇక్కడ ఉద్యోగాలు చేయడానికి మద్రాసీ, బెంగాలీ, ఉత్తర భారతీయులను వేల సంఖ్యలో తీసుకువచ్చి ఉద్యోగాలు ఇవ్వడం, ఈ తతంగం ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక కూడా కొనసాగిన నేప థ్యంలో... కేశవ రావు తన నిరసన గళాన్ని ఎత్తి వినిపించాడు. "మొద టి భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు తెలుగు అర్థమవు తుందని, తెలుగు రాయ గలరనీ, చదవ గలరనీ, అట్లాంట ప్పుడు అడ్మినిస్ట్రేషన్ ఇంగ్లీష్‌లో ఎందుకు సాగాలనీ? అంతా ఇంగ్లీష్ లోనే సాగాలి అనుకున్నప్పుడు భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటు ఉద్దేశం, లక్ష్యం ఏమిటని ప్రశ్నించా డు.



రమీజాబీ ఉదంతానికి నిరసన గా ఉద్యమాలు నిర్వహించాడు. 1968 నుంచి చనిపోయే నాటి వరకూ తెలంగాణ ఉద్యమంతో మమేకమయినాడు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా జరగాల్సిన పనుల గురించి గొంతు వినిపిస్తూనే ఉన్నాడు. చెన్నారెడ్డి లాంటి నాయకులతో విభేదించాడు. చెన్నారెడ్డికి పోటీగా 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి' అనే పార్టీని స్థాపించిన వారిలో జాదవ్ కూడా ఒకరు. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా, పీయూసీఎల్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా, పౌర హక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జనపరిషత్ కన్వీనర్ గా, సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరుడిగా గుర్తింపు పొందాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కేశవ రావు 2018, జూన్ 16న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...**

# బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా...ఇలా చెప్పుకుంటూ పోతే...అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభా శాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27 వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్ర పురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ–దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతిధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, ఒన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్‌గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్య కవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి–సిరా, అనురాగం – అను – రాగం, సామ్బశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు,



అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలానాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు. ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠి, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్‌షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమీ నిర్వహించిన అనువాదకుల వర్క్‌షాప్‌లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ డూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి– అచ్చీ– కహానియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు. హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ"లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమీ సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరఫున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెల కొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వ రచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రపత్రిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్థమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు. అనేక సాహిత్య సంస్థలు ఆయన కృషిని గుర్తించి సత్కరించాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి కళాప్రపూర్ణ (1993), అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ (భూపాల్) నుంచి సరస్వతి సమ్మాన్ పురస్కారం, భారతీయ లేఖక్ నికాయ్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, పోలిశెట్టి పర్వత రాజు స్మారక అవార్డు, జూలూరి నాగరాజరావు స్మారక అవార్డు తదితరాలు పొందారు. సాహితీ చైతన్య, సాహితీ భీష్మ, సాహితీ చైతన్య సంవర్ధక, విశ్వ ఆంధ్రా సంధాత, యువజన మిత్ర, కళారత్న మొదలైన బిరుదులు సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. నిత్య సాహిత్య కార్యశీలి అలరారిన పోతుకూచి సాంబశివరావు తన 91వ యేట 2017, ఆగష్టు 6వ తేదీన మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...**

# పర్యావరణ పరిరక్షణకు విద్యతో మార్గదర్శనం

ప్రతి సంవత్సరం జనవరి 26న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవంను జరుపుకుంటారు. ఈ ప్రత్యేక దినం పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. పర్యావరణంపై మానవ ప్రభావం, ప్రకృతి వనరుల వినియోగం, మరియు స్థిరమైన అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచడమే ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. పర్యావరణ విద్య అనేది ప్రకృతి, వాతావరణం, జీవవైవిధ్యం, మానవ చర్యల ప్రభావాల గురించి లోతైన అవగాహన కలిగించేందుకు రూపొందించిన విద్య. ఇది వ్యక్తులలో ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను చైతన్య పరుస్తూ, వారు తమ జీవన శైలిని పర్యావరణ స్నేహపూర్వకంగా మార్చుకునేలా ప్రేరేపిస్తుంది. అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవం యొక్క పునాది 1972లో స్టాక్‌హోమ్ పర్యావరణ సదస్సు సందర్భంగా స్థాపించ బడింది. ఈ సమావేశంలో ప్రపంచ పర్యావరణ సమస్యలపై చర్చిస్తూ, ప్రజలను పర్యావరణ అవగాహనకు ప్రేరేపించాల్సిన అవసరంపై ఒత్తిడి పెట్టారు. 1975లో UNESCO మరియు UNEP సంయుక్తంగా పర్యావరణ విద్యపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళికలో పర్యావరణ విద్య లక్ష్యాలు, విధానాలు, మరియు రుచుల స్పష్టతకు ప్రాధాన్యత ఇచ్చారు. పర్యావరణ సంబంధిత సమస్యలపై ప్రజలలో అవగాహన పెంచడం, పర్యావరణ సమస్యలకు వ్యూహాత్మక పరిష్కారాలను కనుగొనటానికి వ్యక్తులను ప్రోత్సహించడం, ప్రజలు, సంస్థలు, ప్రభుత్వాలు కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం ఒకతాటిపై రావడం, పర్యావరణ స్నేహపూర్వక జీవన విధానాన్ని అలవర్చుకోవడం ప్రధాన లక్ష్యం. పర్యావరణ విద్య ద్వారా ప్రకృతి వనరుల విలువను అర్థం చేసుకుని, వాటిని రక్షించడంలో చురుకైన పాత్ర పోషించవచ్చు. విద్య ద్వారా గ్లోబల్ వార్మింగ్ సమస్యను అర్థం చేసుకుని, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పునర్వినియోగ విధానాలను అమలు చేయడం వంటి అంశాలు పర్యావరణ విద్యలో కీలకం. ప్రస్తుత తరాలకు అవసరమైన వనరులు అందిస్తూనే, భవిష్యత్తు తరాల అవసరాలకు భరోసా కల్పించడం ముఖ్యం. పాఠశాలలు, కళాశాలల్లో పర్యావరణంపై సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణలో వృక్షారోపణ ప్రాముఖ్యతను గుర్తిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పునరుపయోగ సామగ్రి ఉపయోగంపై అవగాహన కలిగించే ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పర్యావరణ సమస్యలపై చర్చిస్తూ, అవగాహన కలిగించే కాంపెయిన్‌లను నిర్వహించడం, సముద్ర తీరాలు, పార్కులు, ఇతర ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం చేయాలి. పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. వ్యక్తిగత చర్యల ద్వారా గానీ, సామూహిక కృషి ద్వారా గానీ పర్యావరణం కోసం పని చేయడం చాలా అవసరం. ఉదాహరణకు,

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పెట్రోల్ వాహనాల బదులుగా విద్యుత్ వాహనాలను ఉపయోగించడం వంటి చర్యలు మానవుల బాధ్యతను పెంపొందిస్తాయి. అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవం మనకు ప్రకృతి పరిరక్షణలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తు చేస్తుంది. మనం పర్యావరణం కోసం తీసుకునే ప్రతి చిన్న చర్య భవిష్యత్తు తరాలకు స్థిరమైన, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించగలదు. అందువల్ల, ప్రతి ఒక్కరూ పర్యావరణం కోసం సానుకూల చర్యలు తీసుకోవడంలో భాగస్వాములు కావాలి. "ప్రకృతి మానవులకు బహుమతి, దానిని కాపాడటం మన బాధ్యత."

# టూరిజం శాఖకు ఇండస్ట్రీయల్ స్టేటస్

- మంత్రి కందుల దుర్గేష్ కీలక నిర్ణయాలు



**రాజమండ్రి, జనవరి26 (నినాదం న్యూస్):** టూరిజం శాఖకు ఇండస్ట్రీయల్ స్టేటస్ తీసుకువచ్చామని సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం ద్వారా టూరిజం శాఖకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆరోపించారు. రానున్న రోజుల్లో వైసీపీ పూర్తిగా ఖాళీ అయిపోతుందని విమర్శించారు. పాపికొండల పర్యాటకం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి విశాఖపట్నంలో టూరిజం ఇన్వెస్టర్ మీట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు 150 మంది ఇన్వెస్టర్లు వస్తున్నారని చెప్పారు. రాజమండ్రిలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. సుమారుగా 15 మంది ఇన్వెస్టర్లతో ఎంవోయూ చేసుకుంటున్నామని తెలిపారు. అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఉన్న అనుబంధం వల్ల ప్రాజెక్టులు వేగవంతంగా పట్టాలు ఎక్కుతున్నాయని చెప్పుకొచ్చారు. అన్నవరం వద్ద రూ.25 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. టూరిజం శాఖకు ఇండస్ట్రీయల్ స్టేటస్ తీసుకువచ్చామని అన్నారు. సినిమా రంగానికి సంబంధించి ప్రత్యేకమైన పాలసీని రూపొందిస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దావోస్ పర్యటనకు ఎందుకు వెళ్లాలని నిలదీశారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం ద్వారా టూరిజం శాఖకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆరోపించారు. రానున్న రోజుల్లో వైసీపీ పూర్తిగా ఖాళీ అయిపోతుందని విమర్శించారు. వైసీపీపై ప్రజల్లోనే కాదు ఆ పార్టీ నేతల్లో కూడా విశ్వాసం సన్నగిల్లుతోందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

BAJAJ FINSERV నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ చిరునామా: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుత్తి, ఆంధ్ర ప్రదేశ్- 515401

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఆస్తిపై చెల్లించిన గృహ రుణం/రుణాలకు సంబంధించి అసలు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించడంలో విఫలమైన రుణగ్రహీతలు సహ-రుణగ్రహీతలకు ఈ క్రింది నోటీసును ఇవ్వడమైనది. ఫలితంగా, రుణం/రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా మారాయి. దీని ప్రకారం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని నిబంధనల యొక్క సెక్షన్ 13(2) కింద వారి చివరి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి అందించబడకుండా/బట్వాడా చేయబడకుండా తిరిగి ఇవ్వబడ్డాయి, కాబట్టి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు కాలానుగతముగా పొందిన రుణ సౌకర్యాల కింద వారి బకాయిలను క్లియర్ చేయాలని ఈ ప్రచురణ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడింది/తెలియజేయబడింది.

| లోన్ ఖాతా నెం./ రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం |
|---|---|---|
| LAN : P6Q2PBS7936310<br>1. కె. బదరీనాథ్ తండ్రి శ్రీధర మూర్తి కల్లూరు (రుణగ్రహీత)<br>2. కల్లూరు సునీత భర్త కె బదరీనాథ్ తండ్రి కరణం సుబ్బా రావు (సహ-రుణగ్రహీత)<br>ఇరువురి నివాసం: 18/323-ఆర్2 రాజేంద్ర నగర్ గుంతకల్ అనంతపురం గుంతకల్ 515801 ఆంధ్రప్రదేశ్. క్ర.సం.1 మరియు నివాస: సర్వే నెం. 460 డి.నెం. 18/323బి, వార్డు సం. 18 గుంతకల్ మునిసిపాలిటీ అనంతపురం రోడ్ గుంతకల్ ఎస్ఆర్‌డి అనంతపూర్ జిల్లా. 515801 ఆంధ్రప్రదేశ్ | ఆంధ్ర ప్రదేశ్, అనంత్‌పూర్ జిల్లా 515801, అనంతపూర్ ఆర్‌డి గుంతకల్ ఎస్ఆర్‌డి, గుంతకల్ మున్సిపాలిటీ, వార్డు నెం. 18లోని (ఏరియా విస్తీర్ణము 86.05 చదరపు గజాలు). కామన్ ఏరియాలలో దామాషా వాటాతో పాటు డి.నెం. 18/323బి సర్వే నెం. 460 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: మునిసిపాలిటీ స్థలం, ఉత్తరం: కె. శ్రీదేవి ఇల్లు, దక్షిణం: జి. బసవరాజు & జి. చెన్నయ్య స్థలం. | 10.12.2024<br>రూ. 53,82,492/- |

ప్రత్యామ్నాయ నోటీసు సర్వీస్ కోసం ఈ చర్య తీసుకోబడింది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు, హామీదారులు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీతో సహా బకాయిలను చెల్లించాలని సూచించడమైనది, విఫలమైనచో (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కు పరిష్కారానికి భంగం కలిగించకుండా) సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి తదుపరి చర్యలు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(4)లోని నిబంధనల ప్రకారం ప్రారంభించబడతాయి. పైన పేర్కొన్న పేర్లు గల పార్టీలు పైన పేర్కొన్న ఆస్తులను అన్యాక్రాంతం చేయవద్దని, వాటిలో థర్డ్ పార్టీ ఇంటరెస్ట్‌ను సృష్టించవద్దని కూడా సూచించడమైనది. వాటిపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఛార్జ్ కలదు.

తేది: 27.01.2025
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్

సం/- అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి : చంద్రబాబు



**అమరావతి,జనవరి26 (నినాదం న్యూస్):** ఏపీలో కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని సీఎం అన్నారు. శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయ సమైక్యత, సమగ్రత, సోదరభావం అనే మూలాల మీద ఏర్పడిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 76 సంవత్సరాలైనా సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సచివాలయంలో సీఎస్ విజయానంద్ జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం వేడుకలను భిన్నత్వంలో ఏకత్వంలా ఘనంగా జరుపుకుందామని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ట్విటర్‌లో పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా ఉందామని అన్నారు.

## తిరుమల, తిరుపతి అభివృద్ధికి విజన్- 2047

- టీటీడీ ఈవో



**తిరుపతి, జనవరి26 (నినాదం న్యూస్):** తిరుమల, తిరుపతి అభివృద్ధికి విజన్ –2047ను తయారు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. అలిపిరి బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింక్ రోడ్డుల నిర్మాణం, సబ్ వే ల నిర్మాణం, రామ్ భగీచ, బాలాజీ బస్టాండ్, పాత సత్రాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన పార్కింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టీటీడీ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. టీటీడీ నిర్వహణలోని అన్ని ఆలయాలలో జీయంగార్లు, ఇతర ప్రముఖ ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్య కైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఫిబ్రవరి 4న రథసప్తమికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్ వద్ద ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాలలో వినియోగించే నెయ్యి నాణ్యతను పూర్తి స్థాయిలో గుర్తించేలా అత్యాధునిక పరికరాలతో ల్యాబ్‌ను త్వరలో ప్రారంభిస్తున్నామని, ఇందుకోసం రూ.70 లక్షల విలువైన రెండు యంత్రాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు విరాళంగా అందించిందని వెల్లడించారు.

## 500 మంది ధనవంతులకు.. పది లక్షల కోట్ల రుణాలను బీజేపీ మాఫీ చేసింది

: అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి26 (నినాదం న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ఐదేళ్లలో సుమారు 400 నుంచి 500 మంది ధనవంతులైన స్నేహితులకు పది లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఏ మోడల్‌ను ఎంచుకుంటారో అన్నది ఢిల్లీ ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. 'ఢిల్లీ ప్రజలకు రెండు నమూనాలు ఉన్నాయి. మొదటిది కేజ్రీవాల్ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేస్తారు. రెండవది బీజేపీ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బు ధనవంతులైన వారి స్నేహితుల జేబుల్లోకి వెళ్తుంది. ఇప్పుడు ప్రజలు ఏ నమూనాను ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా, ఆప్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఢిల్లీ ప్రజలు నెలకు రూ.25,000 వరకు ప్రయోజనాలను పొందుతున్నారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు.

# విజయసాయి రెడ్డి రాజీనామాపై వైసీపీ మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, జనవరి26 (నినాదం న్యూస్):** విజయసాయి రెడ్డి రాజీనామాపై అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో జగన్‌కు తెలుసని, ఆయనొక టార్చ్‌బేరర్ అని అన్నారు.

వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి రాజీనామాపై అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖలోని వైసీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానని స్వయంగా విజయసాయి చెప్పారని తెలిపారు. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో జగన్‌కు తెలుసని, ఆయనొక టార్చ్‌బేరర్ అని అన్నారు. నాయకుల మీద రాజకీయంగా ఒత్తిడి ఉంటుందని, కొంత మంది తట్టుకుంటారు. మరి కొంతమంది తట్టుకొని నిలబడలేరని పేర్కొన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులో లేదని, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల హక్కులను వైసీపీ కాపాడుతుందని వెల్లడించారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పర్యటించి పెట్టుబడులు రాకపోయేసరికి మాట మార్చారని దుయ్యబట్టారు.



**వైసీపీ కేంద్ర కార్యాలయంలో గణతంత్ర వేడుకలు..**

విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన బాలయ్యకు

# ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, జనవరి26 (నినాదం న్యూస్):** పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన తెలుగు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెడుతూ సినిమా, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బసవ తారకం క్యాన్సర్ దవాఖాన ద్వారా ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో ఎంతో మందిని కాపాడుతున్నారని గుర్తు చేశారు. ఎంతో మంది జీవితాలకు స్ఫూర్తినిస్తున్న నిజమైన ఐకానిక్ నాయకుడికి తగిన గౌరవం లభించిందన్నారు. సినీ నటుడు, బాలకృష్ణ మామయ్యకు పద్మభూషణ్ పురస్కారం లభించడం తమ కుటుంబానికి ఎంతో గర్వ కారణం అని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ ఖాతా వేదికగా బాలకృష్ణకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. 'బ్లాక్ బస్టర్ హిట్ సినిమాల నుంచి లక్షలాది మందికి స్ఫూర్తినివ్వడంతోపాటు సినిమా, రాజకీయ, ఆరోగ్య సంరక్షణకు ముందుకు సాగుతున్న సుదీర్ఘ ప్రయాణంలో మీ విశేషమైన సేవలకు ఈ అవార్డు నిదర్శనం. మీ విజయాలను గుర్తించినందుకు సంతోషం' అని లోకేశ్ ట్వీట్ చేశారు.



ప్రతిష్టాత్మక పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలయ్య బాబాయికి హృదయపూర్వక అభినందనలు అని సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. 'సినిమా రంగానికి మీరు చేసిన అసమాన సేవలు, మీ నిర్విరామ ప్రజాసేవకు ఈ గుర్తింపు నిదర్శనం' అని ఎన్టీఆర్ పేర్కొన్నారు.

# పద్మ పురస్కారంపై స్పందించిన బాలయ్య బాబు

**అమరావతి, జనవరి26 (నినాదం న్యూస్):** హిందుపురం ఎమ్మెల్యే, నటసింహం నందమూరి బాలకృష్ణను పద్మ పురస్కారం వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలకుగాను పద్మ భూషణ్ పురస్కారాన్ని ఆయనకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.సినీ రంగానికి విశిష్టమైన సేవలందించినందుకుగాను.. నట సింహం నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించింది. ఈ నేపథ్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం స్పందించారు. తనకు ఈ పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు, కుటుంబ




సభ్యులతోపాటు యావత్ చలనచిత్ర రంగానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తన తండ్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు నుంచి ఆయన వారసుడిగా నేటి వరకు తన వెన్నంటి ఉండి తనను ప్రోత్సహిస్తున్న తన అభిమానులకు, తనపై విశేష ఆధారాభిమానాలు కురిపిస్తున్న అశేష ప్రేక్షక లోకానికి సదా రుణపడి ఉంటానని ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ తెలిపారు. అలాగే తన తోటి పద్మ పురస్కార గ్రహీతలందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు. మరోవైపు పద్మభూషణ్ పురస్కారానికి బాలకృష్ణ ఎంపిక కావడంతో ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతోన్నాయి. అందులోభాగంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆయన్ని అభినందనలతో ముంచెత్తుతోన్నారు. ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు : ఆకట్టుకున్న శకటాలు

**ఢిల్లీ, జనవరి26 (నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్ ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్ లో తొమ్మిది కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది. వేడుకల్లో భాగంగా ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుబియాంతో ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారు సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్చా' గీతాన్ని వాయించారు. అనంతరం హెలికాప్టర్‌లు ఆకాశం నుంచి పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండోనేషియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం ఈ కవాతులో పాల్గొన్నది. మరో 190 మంది సభ్యుల బృంధం మార్చ్ నిర్వహించింది. లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ శరత్‌తోపాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్ సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటాన్ని రూపొందించారు. 75వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళులు అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. స్మారకం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం కర్తవ్యపథ్‌కు వెళ్లారు.

## గత పాలన వైఫల్యం కారణంగా

# రాష్ట్రం అప్పులపాలు : ఏపీ గవర్నర్



**అమరావతి, జనవరి26 (నినాదం న్యూస్):** గత వైసీపీ పాలనలో నాయకత్వ వైఫల్యం కారణంగా రాష్ట్రం అప్పులపాలయ్యిందని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా విజయవాడ మున్సిపల్ గ్రౌండ్‌లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గత వైసీపీ పాలనలో నాయకత్వ వైఫల్యం కారణంగా రాష్ట్రం అప్పులపాలయ్యిందని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా పని చేస్తోందని ప్రశంసించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా విజయవాడ మున్సిపల్ గ్రౌండ్‌లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే ప్రభుత్వ నినాదమని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ఒక గేమ్ ఛేంజర్ అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. 10 సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో లోపాలు, ఆర్థిక వైఫల్యం కారణంగా అప్పులు భారం పెరిగిందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా చేసినట్లు వివరించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమికి 93 శాతం మంది ఓటర్లు తీర్పునిచ్చారని అన్నారు. 7నెలల పాలనలో ప్రజల నమ్మకాలకు అనుగుణంగా ప్రభుత్వం పనులు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తుందని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# జగన్ లండన్ నుంచి వచ్చేసరికి.. చాలామంది వైసీపీ నుంచి వచ్చేస్తారు..

- ఆదినారాయణ రెడ్డి ఎద్దేవా



**కడప, జనవరి26 (నినాదం న్యూస్):** వైసీపీలో ఉండలేక చాలామంది నేతలు ఇబ్బంది పడుతున్నారని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. అలా ఉండలేకనే విజయసాయి రెడ్డి పార్టీలో నుంచి బయటకు వచ్చేశారని విమర్శించారు. వైసీపీ నుంచి బయటకు వచ్చినందుకు విజయసాయిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అన్నారు. కడపలో ఆదివారం ఆదినారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌లాంటి నేతలను వదిలించుకోవాలని ప్రజలను కోరారు. రాజకీయాల్లోకి నేరగాళ్లను రానీయొద్దని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. వైఎస్ వివేకా హత్య కేసు విషయంలో ఇప్పటికి విజయసాయిరెడ్డి నిజం చెప్పారని ఆదినారాయణ రెడ్డి అన్నారు. ఈ కేసు దర్యాప్తులో వేగం పెంచాలని కేంద్రాన్ని కోరారు. అసలు ఏ2 విజయసాయి రెడ్డికి, ఏ1 జగన్ రెడ్డికి మధ్య ఎందుకు విభేదాలు వచ్చాయని అడిగారు. జగన్‌మోహన్ రెడ్డి ఒంటెద్దు పోకడలను తట్టుకోలేకనే విజయసాయి రెడ్డి రాజీనామా చేసి బయటకు వచ్చేశారని ఆరోపించారు. జగన్ లండన్ నుంచి వచ్చేలోపు చాలామంది నేతలు పార్టీలో నుంచి బయటకు వెళ్లిపోతారని జోస్యం చెప్పారు. జగన్ బతిమిలాడిన కూడా విజయసాయి ఉండలేదంటే.. ఆ పార్టీ అట్టడుక్కు వచ్చేసిందనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. వైసీపీ ఓ డైనోసర్, వైఎస్ జగన్ బేకార్.. ఆయన్ను నమ్ముకున్న వాళ్లది అర్ధనాదమని ఆదినారాయణ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇలాంటి పార్టీ ఉండకూడదని.. నేతలందరూ బయటకు వచ్చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ నుంచి బయటకి వస్తే ఆ పార్టీ నాయకులకు పట్టిన దరిద్రం పోతుందని అన్నారు. చిన్నాన్నను నరికి చంపితే గుండెపోటు అని ప్రచారం చేశారని.. జగన్ లాంటి నేతలను వదిలించుకోవాలని ప్రజలను కోరారు. రాజకీయాల్లోకి నేరగాళ్లను రానివ్వద్దని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు మృతి

**అమరావతి, జనవరి26 (నినాదం న్యూస్):** స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి చెందిన ఘటన ఏపీలో చోటు చేసుకుంది. శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం వంశధార నదిలో స్నేహితులు స్నానానికి వెళ్లారు. వీరిలో కృష్ణచైతన్య(22) , దేవిప్రసాద్ (23) అనే ఇద్దరు యువకులు ఈత రాక నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ గాలింపుతో మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## బీజేపీ అధికారంలో ఉంటే రిజర్వేషన్లను ఎత్తివేస్తుంది

- వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు



**విజయవాడ, జనవరి26 (నినాదం న్యూస్):** బీజేపీకి ఇవ్వాళ రాజ్యాంగం అంటే గౌరవం లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులను సైతం బీజేపీ అవమానిస్తోందని.. అంబేద్కర్‌ను హేళన చేస్తున్నారని అన్నారు. మహాత్మ గాంధీని విలన్‌గా చూపిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను వైఎస్ షర్మిల ఎగురవేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ఏడు దశాబ్దాల క్రితం ఇదే రోజు మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. మన దేశం ఒక స్వయం పరిపాలిత దేశంగా మారిందని తెలిపారు. మన దేశం విభిన్న సంస్కృతితో కూడిన నిలయమని.. భిన్నత్వంలో ఏకత్వం మన నినాదమని అన్నారు. మనకున్న ఈ హక్కులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించినవే అని గుర్తుచేశారు. గాంధీని చంపిన గాడ్సేకి గుడులు కడుతున్నారని.. మతం,కులం పేరుతో కలహాలు రేపుతున్నారని బీజేపీపై షర్మిల మండిపడ్డారు. దేశ సంపదను మోదీ తన దోస్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ వేదికగా అంబేద్కర్ ను అవమానిస్తే టీడీపీ, వైసీపీలు బీజేపీతో జత కట్టి అన్యాయానికి వత్తాసు పలుకుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన హామీలపై మోసం చేసినా పోటీ పడి పొత్తులు పెట్టుకుంటున్నాయని విమర్శించారు. చంద్రబాబుది తెరముందు పొత్తు.. జగన్‌ది తెరవెనుక పొత్తు అని ఎద్దేవా చేశారు. జగన్ బీజేపీకి గులాంగిరీ చేశారని వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. వైసీపీకి దళితులు ఓట్లు వేసి గెలిపిస్తే వారి పట్ల కృతజ్ఞత భావం లేదని.. దళితులను అవమానిస్తుంటే కనీసం చిన్న ఖండన కూడా లేదని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాలు పెడితే గౌరవం ఉన్నట్లు కాదని.. అంబేద్కర్ కి అవమానం జరిగితే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగాన్ని మార్చుతుందని.. రిజర్వేషన్లు ఎత్తేస్తుందని.. మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ దేశానికి మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు.

# ఇచ్చిన ప్రతి హామీ అమలుచేస్తాం

- 21 వేల కోట్లతో 25 లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి
- నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

**ఖమ్మం,జనవరి26( నినాదం న్యూస్):** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.గ్రామంలోని వివిధ పథకాల లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ వారికి వచ్చే లబ్ది వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 నెలల నుంచి మాత్రమే ప్రజలు కొంతమేర సంతోషంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం రాగానే 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, యువత కోసం ప్రభుత్వం ఖాళీల భర్తీ, నైపుణ్యత



అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. ఖానాపూర్ వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రతి మనిషికి 6 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు.కిరాయి ఇండ్లలో ఉంటున్న పేదల ఇబ్బందులను తొలగించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉపయోగపడుతుందని, 4 దశలలో 5 లక్షల సహాయం వస్తుందని, ఈ డబ్బును సరిగ్గా వినియోగిస్తూ మంచి ఇండ్లు కట్టుకోవాలని, ఇంటి నిర్మాణంలో అవసరమైన సలహాలు, సూచనలు ప్రభుత్వ అధికారులు, ఇంజనీర్లు అందిస్తారని మంత్రి తెలిపారు. గతంలో వైయస్సార్ హాయంలో పూర్తి స్థాయిలో పేదలకు ఇల్లు నిర్మించామని, నేడు అదే తీరులో గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.రైతు భరోసా నిధులు అందిస్తున్నామని, రేపటి నుంచి నిధులు బ్యాంకులు పడ్తాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 15000 పెట్టుబడి సహాయం అందిస్తామని అన్నారు. పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. పేదలు ఆకలితో ఉండవద్దని చెప్పి సోనియాగాంధీ మార్గదర్శకత్వంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ పార్లమెంట్లో చట్టం పాస్ చేసి ఉపాధి హామీ కూలి పథకాన్ని ప్రవేశపెట్టారని, నేడు మన ప్రజా ప్రభుత్వం కూలీలకు సంవత్సరానికి 12 వేలు చొప్పున నేడు మొదటి విడత 6 వేలు పంపిణీ చేశామని అన్నారు.సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ప్రజలకు ఆసరాగా ఉండేందుకు నేడు నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామని భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపడతామని అన్నారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామ సభ ద్వారా ఆమోదించుకొని 144 మంది రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 35 మంది, 32 నూతన రేషన్ కార్డుల, 107 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంతరాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆళ్లపల్లి, జనవరి 26, నినాదం న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శకుంతల అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీను, రైతు వేదిక ప్రాంగణంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ అలాగే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యురాలు సంఘమిత్ర అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రతీస్, అటవిశాఖ కార్యాలయాలలో రేంజర్ కిరణ్, జస్వంత్ ప్రసాద్, మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో పుష్పరాజ్, జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాబులాల్, ఈసం ముత్తయ్య, స్థానిక రైతు వేదికలో ఏఈఓ విజయ్, బొడ్రాయి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ నరసయ్య అలాగే మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, గౌడ పెద్ద తాళ్లపల్లి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుతారి కృష్ణ, భరత్, రాము, ప్రముఖ వ్యాపారస్తులు అనుమోల వెంకటేశ్వరరావు, వెలిశాల కార్తీక్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుంది

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజలను వంచించడం, మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం గా మారిందన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు పథకాలను ప్రారంభిస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ కు ప్రజలు నిలదీయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ స్వగ్రామంలోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఒక్కటైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజలచే నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకొని, రాజకీయ సన్యాసం చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవుళ్ళ మీద ఒట్లు కనిపించే వారి పైన తిట్లు తప్ప ఏది చేతకాదని జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు అట్టర్ ఫ్లాప్ కావడంతో కాంగ్రెస్ నాయకులు తలలు పట్టుకున్నారని ఆయన అన్నారు. అందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి తప్పించుకున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ నూడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ శంకర్, సత్యపాల్, మహిళా నాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో గణతంత్ర వేడుకలు




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామబాద్ నగరంలోని మారుతినగర్ లో స్నేహ సోసైటి ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులలో జాతీయ పతకాన్ని ఎగరవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వీక్లీ బజార్లో గల ఎయిడ్స్ నివారణ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిఐప్రాజెక్టు డైరెక్టర్ యస్. సిద్దయ్య, ప్రాజెక్టు మీనెజర్ బాలారాజ్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ సెక్స్ వర్కర్లకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్, ఆసుపత్రి ప్రాంగణంలో గల సఖీ కేంద్రంలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మిఠాయిలు పంచారు. అనంతరం గిరిరాజ్ కాలజీ ఎదురుగా ఉన్న జిల్లా అంధుల వనరుల కేంద్రంలో జాతీయ పలుకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సోసైటి కాలమునిని (క్యాలెండర్) 2025 సొసైటీ అధ్యక్షుడు డా. మహిపాల్, కార్యదర్శి యస్. సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు దయానంద్, సుధాకర్,రమణరెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటి చైరన్ బాబాగౌడ్, వైస్ చైర్మన్ జగదాంబ రావ్, జీవన్ రావ్, అర్కిటెక్ట్ ప్రకాశ్ రావ్, క్రిృష్టి రావ్ విడుదల చేశారు. అనంతరం దివ్యాంగ విద్యార్తులు సాంస్కృతిక కార్యక్రమాలు, యోగాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో స్నేహా సొసైటి అంధుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, మానసిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, సిచ్చింది పాల్గోన్నారు.

## ఫ్యూచర్ లైన్ పాఠశాలలో..



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరం లో ఫ్యూచర్ లైన్ పాఠశాలలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల లో విద్యార్థిని విద్యార్థిలకు దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధుల వేషధారణ వేసి విద్యార్థులలో జాతీయభక్తి నింపే విధంగా పిల్లలకు ఆటపాటలతో డాన్సులతో పిల్లలను ఉపాధ్యాయు లను అలరించారు. అనంతరం క్రీడ పోటిలో గెలుపొందిన వారికి బహుమ తుల అందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రియాంక, స్వప్న, ఉపాధ్యాయులు లావణ్య, గౌతమి,శ్రీ లత, సంధ్య ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**వైరా, జనవరి 26 (నినాదం న్యూస్):** వైరా శాస్త్రా నగర్ లోని శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు మూడవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతూ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**వైరా జనవరి 26 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గం వైరా కొనిజర్ల ఎన్కూర్ మండలాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు ఏసీపి కార్యాలయంలో ఏసిపి రహమాన్ మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వేణు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాలను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా గణతంత్ర వేడుకలు





**మణుగూరు జనవరి 26( నినాదం న్యూస్) :** మణుగూరులో గణతంత్ర ఉత్సవాలను వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తాసిల్దార్ రాఘవరెడ్డి ప్రసంగించారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సిబ్బంది గౌరవ వందనాన్ని డిఎస్పి రవీంద్రారెడ్డి స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిత్యం ఉంటుందని ఇందులో ఎవరికి అనుమానం అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా అన్ని హామీలను అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు నుంచి గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నిరుపేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ భరోసా రైతు భరోసా పథకాలను అర్హులైన వాళ్ళందరికీ అమలు చేసి తీరుతామని ఇందులో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు పట్టించుకోవద్దని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వాళ్లందరికీ అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు .నంతరం రేణుకా చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పేదల పక్షాన బడుగు వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం సిద్ధించిన నుండి అనేక సంక్షేమ పథకాలు అమలులో తేవడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సీఎం ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలు పథకాలను ఈరోజు నుంచి అమలు చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై అనేక నిందలు వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు అయిన ఇచ్చి ఉన్నారా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేశారా అనే విషయంపై ప్రతిపక్ష పార్టీ ఆలోచించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నుంచి తెల్ల రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ భరోసా పథకాలను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆధారాలు లేని ఆరోపణలు చేయటం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బీసీ సంఘం నాయకులు బుర్ర సోమేశ్ గౌడ్ నూరుద్దీన్ వెంకట్ రెడ్డి మహమ్మద్ షరీఫ్ మరికొంత మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా గణతంత్ర వేడుకలు







- సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించిన జిఎం
- భద్రాద్రి స్టేడియంలో పెరేడ్ నిర్వహించిన ఎస్ఎంపిఎస్ సిబ్బంది

**మణుగూరు జనవరి 26( నినాదం న్యూస్) :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మణుగూరు సింగరేణి కాలరీస్ సమస్త ఆధ్వర్యంలో ఆదివారం భద్రాద్రి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని సింగరేణి కాంగ్రెస్ సంస్థ స్టేడియంలో భారీ ఏర్పాట్లను చేసింది. వేడుకల కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కు సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో ఎస్ఎంపిఎస్ సిబ్బంది పెరేడ్ నిర్వహించి నిర్వహించగా జిఎం దుర్గం రామచంద్ర కు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిఎం రామచంద్ర మాట్లాడుతూ 76 గణతంత్ర దినోత్సవ వారోత్సవాలను సింగరేణి సంస్థ ద్వారా నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అని పేర్కొన్నారు. గణతంత్ర వారోత్సవాలను భద్రాద్రి స్టేడియంలో మెర్మిట్లు కొలిపే ఏర్పాట్లను సింగరేణి సంస్థ చేయగా, వేడుకలకు మణుగూరులో ప్రజలు సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలు వారు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. వారి ఉద్దేశించి జిఎం రామచంద్ర మాట్లాడుతూ గణతంత్ర వేడుకలను నిర్వహించుకోవడం దేశ గౌర ప్రతిష్టలను కాపాడుకోవడమేనని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం దేశ ప్రజలకు ఎంతో అదృష్టమని ఆయన పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిగా భారత రాజ్యాంగం నేటికీ స్ఫూర్తిగా తీసుకొని నడవటం దేశ సర్వతో ముఖాభివృద్ధికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ సంస్థ అంటే ఇది ప్రజా ప్రజా కార్యకలాపాలతో కూడిన ప్రభుత్వ రంగ సంస్థని ఆయన అన్నారు. సమస్త అభివృద్ధికి కార్మికులతో పాటు ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తేనే సింగరేణి అభివృద్ధికి సాధ్యమని ఆయన అన్నారు. ఇప్పటికీ సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని వైద్యం ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఆదుకోవడం లాంటి కార్యక్రమాలు కూడా సింగరేణి సంస్థ నిర్వహిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులను కూడా ఎంతో హితోదికంగా ఆదుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి అభివృద్ధి ఉపరితల గనుల విస్తరణ విషయాల్లో ప్రజలు కూడా సహకరిస్తే, అధిక బొగ్గు ఉత్పత్తి సాధించే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థల పని చేస్తున్న అధికారులు కార్మిక నాయకులు సింగరేణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు






**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకలలో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల అందజేత...**

ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం, హౌసింగ్, ట్రాన్స్ కో, ఆర్టీసీ, వైద్యారోగ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రవాణా శాఖ, 108, 102 అంబులెన్స్ లు, సంచార పశు వైద్యశాల తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

ఇందిరమ్మ ఇళ్ల నమూనాతో కూడిన హౌసింగ్ శకటానికి మొదటి బహుమతి దక్కగా, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న ఆర్టీసీ శకటం ద్వితీయ, వైద్యారోగ్య శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ....**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. కాకతీయ హైస్కూల్, విశ్వ వికాస్, ఆర్.బీ.వీ.ఆర్.ఆర్, అభ్యాస స్కూల్, విజయ్ హైస్కూల్ తదితర పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

## అట్టహాసంగా సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట,జనవరి 26 (నినాదం ):** ఖానాపురం మండలంలోని రాగంపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలను అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అట్టహాసంగా ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గంలోని. ఏ గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఒక రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేయలేనిది ఒక సంవత్సర కాలంలోనే చేసి చూపించామని పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి చిప్ప చేతికిచ్చిన,ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ 50వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని,రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని,సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని.రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని,ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని ఎమ్మెల్యే మాదవరెడ్డి తెలిపారు.

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై సతీష్



**డోర్నకల్ /మరిపెడ జనవరి 26(నినాదం న్యూస్ ):** మరిపెడ ఎస్సై సతీష్ విధి నిర్వహణలో చేసిన ప్రశంసనీయ సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవమున ఉత్తమ ప్రశంస పత్రాన్ని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్,ఎంపీ పోరిక బలరాం నాయక్, మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ సమక్షంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు.


## మరిపెడ కౌన్సిలర్లకు వీడ్కోలు సమావేశం

- ప్రజా ప్రతినిధులు ప్రజాదరణ పొందేల వ్యవహరించారు
- పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లోనే ఉండాలి
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**డోర్నకల్ /మరిపెడ జనవరి 26(నినాదం న్యూస్):** ప్రజా ప్రతినిధులు ప్రజాదరణ పొందేలా వ్యవహరించాలని డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ వీడ్కోలు సమావేశం చైర్ పర్సన్ గుగులోత్ సింధూర అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాట్లాడారు.... మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎనలేని కృషిని చేసి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను నిర్వహించామని అన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో అనేక లింకు రోడ్లను పూర్తి చేసి రోడ్ల మయంగా మార్చిన ఘనత రెడ్యానాయక్ కే దక్కుతుందన్నారు... నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా సేవ చేశానని అన్నారు.గెలుపోటములు కొత్త కాదని ఎల్లప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయడానికి వెనుకాడనన్నారు.. ఎలాంటి ఒడిదుడుకులు వచ్చిన వాటన్నిటినీ పక్కనపెట్టి సమస్యల పరిష్కారం,అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టానన్నారు..నియోజకవర్గ ప్రజలకు కష్టాలు వస్తే ఆ కష్టాలను తీర్చడానికి ఏనాడు వెనకడుగు వేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పథకాలను ఈ ప్రభుత్వంలో పనులు పూర్తి చేసి కొందరు ప్రజాప్రతినిధులు మేమే చేశామని చెప్పుకుంటున్నారని అన్నారు.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అయిన ఎలాంటి సంక్షేమ,అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందజేయలేదన్నారు.ఇదిగో అదిగో వస్తుందంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆశ చూపుతూ భ్రమలోకి తీసుకెళ్తున్నారన్నారు.. నా రాజకీయ జీవితంలో సగం జీవితాన్ని ప్రజాసేవ కోసమే ఉపయోగించి మచ్చలేని నాయకుడిగా ఎదిగానన్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పటి వరకు ప్రజల పక్షాన నిలబడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీస్తూ పోరాడుతామన్నారు.. మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర ను మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శాలువాతో సన్మానించారు.. మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మరిపెడ మున్సిపాలిటీకి డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కోట్లలో నిధులను కేటాయించారని,ఆ నిధులతో ప్రజలకు అత్యవసరమైన అభివృద్ధి పనులను చేశామన్నారు.. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల ప్రయోజనం కోసం మాత్రమే పనిచేశామన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ వేంకన్నా,గుగులోత్ రాంబాబు,రవీందర్,అచ్యుతారావు, మహేందర్ రెడ్డి,15 వార్డుల కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్,అధికారులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...


## నర్సంపేటలో ఘనంగా హీరో రవితేజ పుట్టినరోజు వేడుకలు




**నర్సంపేట, జనవరి 26(నినాదం ):** నర్సంపేట పట్టణంలో సినీ హీరో రవితేజ పుట్టిన రోజు(జనవరి 26)సందర్భంగా నర్సంపేట పట్టణం లోని మాతృ భూమి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంజీవని ఆశ్రమంలో ఆయన అభిమానులు ఆదివారం పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఆశ్రమం లోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది.50 కిలోల బియ్యం అందజేశారు. దీనికి సహకరించిన చారిటబుల్ ట్రస్టు చైర్మన్అర్షనపల్లి వినోద-మోహన్ రావు , ఆశ్రమం సిబ్బందికి అభిమానులు ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేశారు.ఇకపై ట్రస్టు కి ఎలాంటి సహాయం చేయడానియినా ముందుంటాం రవితేజ అభిమానులు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మిట్టగడుపుల చక్రి (చంటి) పెండ్యాల చరణ్,ఆరూరి పరమేష్, బరిగెల అజయ్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఈఓపై వేటు

- గర్భగుడిలో షూటింగ్ ఎఫెక్ట్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసిన కాళేశ్వర క్షేత్రంలో ప్రైవేట్ ఆల్బం షూటింగ్‌పై దేవాదాయ శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఆలయ ఈఓ మారుతిని ఆలయ ఇంచార్జీ బాధ్యతల నుంచి తొలగిస్తూ దేవాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. గత సోమవారం దేశంలోనే ప్రసిద్ధిగాంచిన త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో గర్భగుడి తలుపులు మూసేసి సింగర్ మధు ప్రియ ప్రైవేట్ షూటింగ్ నిర్వహించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా వివాదస్పందంగా మారింది. ఈ సంఘటనపై భక్తులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆలయ అధికారులను సస్పెండ్ చేయాలంటూ ఆలయం ముందు ధర్నాలు చేశారు. దీంతో స్పందించిన రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టి విధుల్లో నిర్లక్ష్యంగా వహించిన ఆలయ ఈవో మారుతిపై వేటు వేస్తూ ఈఓ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఆ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడికి నోటీసులు జారీ చేశారు.










# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్సంపేట జనవరి 26(నినాదం న్యూస్ ):** నర్సంపేట డివిజన్ లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికవాదం, న్యాయం దేశ ప్రజలందరు పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో జాతీయ జెండాను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డీసీసీ అధికార ప్రతినిధి టీ. రవీందర్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు తుమ్మల పల్లి సందీప్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాదాసి రవి, నూనె పద్మ, చిలువేరు రజిని భారతి-రమేష్ ,పద్మాబాయి, డిష్ బాబా, గాజుల రమేష్, గండి గిరి మోటం రవి, నాంపల్లి వెంకటేశ్వర్లు, నాదెం నాగేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నల్లబెల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల. అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, చెన్నారవు పేట మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలోపార్టీ అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్ జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

నర్సంపేట పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో రూరల్ మండల కమిటీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ జాతీయ జెండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి మోతె పద్మ నాభరెడ్డి, మచ్చిక నర్సయ్య గౌడ్, మొటూరి రవి, ఈర్ల నర్సింహారాములు, కొడారి రవి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో ...**

నర్సంపేట పట్టణంలో బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షులు గూడూర్ సందీప్ అధ్యక్షతన 76 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు వడ్డేపల్లి నర్సింహా రాములు, కట్ల రాంచంద్రారెడ్డి, గడ్డం ఆంజనేయులు, కౌన్సిలర్లు శీలం రాంబాబు గౌడ్, జుర్రు రాజు యాదవ్ ఠాగూర్ రవీందర్ సింగ్ (చిన్న ),గంగిడి మహేందర్ రెడ్డి, అచ్చ దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్, జూలూరి మనీష్ గౌడ్, సూత్రపు సరిత తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**నర్సంపేట :** మండలం నారక్కపేట గ్రామంలో 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరణ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ప్రపంచ మేధావి డా: బి ఆర్ అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి స్ఫూర్తి అంబేద్కర్ రాజ్యాంగమని అన్నారు.సమాజంలోని అన్నివర్గాల ప్రజల కోసం కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అందించిన మహనుబావుడు అంబేద్కర్ గారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న , మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్, మాజీ ఎంపీపీ లు, దళిత సంఘాల నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీ ఆర్ఎస్ పార్టీ క్లస్టర్ బాధ్యులు ,మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా**

**మంగపేట :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద జాతీయ పతకాన్ని ఎగురవేశారు. యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాక అవిష్కరణ అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా తహశీల్ ఆఫీస్ వద్ద తహశీల్దార్ తోట రవీందర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టీవీఆర్.సూరి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ భద్రు నాయక్, మంగపేట ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం వద్ద సొసైటీ సీఈఓ ఎస్.జగన్నాధరావు, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ పొదెం మేనక, మంగపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ వద్ద ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ అశోక్, మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అఖిల, డాక్టర్ చిన్నపాక యమున, డాక్టర్ కారం నిఖిల్ కుమార్, ఐకేపీ ఆఫీస్ వద్ద ఏపియం కె.అప్పారావు, వైఎస్ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బి.హరికృష్ణ, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా జరిగిన గణతంత్ర వేడుకలలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వరరావు, ఎంపీఓ ఎం.మమత, మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్, ఏఎస్సై మల్లెల అబ్బయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు , కె.యేసుపాదం, బి.శ్రీనివాస్, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు బి.సురేష్, కిషోర్ కుమార్, పాషా, పోరిక రూప్ సింగ్, మడకం వెంకట రమణ, కుంజ సురేష్ , హేమంత్, అంజన్ కుమార్, డి.సుధీర్, ఎట్టి రాంబాబు, ఎం.రాజేష్, కోరం రాజు, టి.సుదర్శన్, సలీం, సంపత్, సంతోష్, శ్రీధర్, పూసం సుధారాణి, వనజ, ఉపేంద్ర, రాజ్యలక్ష్మి, స్వప్న, ఆమని, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ అంకుష్, ఎంపీడీఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ దేవ నాగేందర్, టైపిస్ట్ భిక్షపతి, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**సింగిల్ విండో సొసైటీ వద్ద ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు**

రిపబ్లిక్ డే వేడుకలను మంగపేట మండల కేంద్రంలోని మంగపేట ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని మంగపేట ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం వద్ద సొసైటీ సీఈఓ ఎస్.జగన్నాధరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మంగపేట ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం వద్ద సొసైటీ సీఈఓ ఎస్.జగన్నాధరావు, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్లు నర్రా శ్రీధర్, కోడం బాలక్రిష్ణ, సిద్దంశెట్టి లక్ష్మణరావు, దేగల ఆదినారాయణ, కోడం బాబురావు, అచ్చె సత్యనారాయణ, సింగరబోయిన నర్సయ్య, ఆఫీస్ సిబ్బంది పూజారి రమేష్, భారతి, కర్రి ఆది, రైతులు పాల్గొన్నారు.

**మంగపేటం:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను ఆదివారం మంగపేట మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యోరి యాణయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, చాద మల్లయ్య, కారుపోతుల నర్సయ్య గౌడ్, కోడం బాలక్రిష్ణ, సయ్యద్ హుస్సేన్, జాగర్లమూడి నాగేశ్వర రావు, నర్రా శ్రీధర్, తాతినేని హరికృష్ణ, శేషగిరి, ఎంపెల్లి సమ్మయ్య , మండవ రామకృష్ణ, పూనెం రాములు, పూనెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు మంగపేట, జనవరి 26 ( నినాదం న్యూస్ ) : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను ఆదివారం మంగపేట మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.

**పోలీసులు ప్రజలు హర్షించేలా పని చేయాలి -జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

భూపాలపల్లి: ప్రజలు హర్షించేలా పోలీసులు విధులు నిర్వహిస్తూ ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్పి మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో దేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని, ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం అని ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించిందని, ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమనం సాధించామన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరునికి చేరేలా చేయడం అందరి సమిష్టి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సమకూర్చడానికి మనవంతు పాత్ర పోషించాలని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అంకిత భావంతో భాద్యతగా ఉంటూ జిల్లా ప్రజలు హర్షించేల పోలీస్ విధులు నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరు తమ పనినీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

**పౌరులందరికీ పవిత్రమైంది భారత రాజ్యాంగం**
**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణబాబు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** హిందువులకు భగవద్గీత, ముస్లీమ్ లకు కురాన్, క్రైస్తవులకు బైబిల్ పవిత్రమైనదైతే భారతీయ పౌరులందరికీ కుల మతాలకు అతీతంగా రాజ్యాంగం పవిత్రమందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. క్రీడా పోటీల్లో విజేతలైన కోర్టు సిబ్బంది న్యాయవాదులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రారావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎన్. విష్ణువర్ధన్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, పి.పి. ఏదులాపురం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు చల్లా మధు, శ్రీనివాస చారి, రఫీక్, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు మంగళంపల్లి రాజుకుమార్, ఇందరపు శివ కుమార్, సంగేమ్ రవీందర్, వేషాల రవీందర్, అశోక్ రెడ్డి, ఎన్. ప్రశాంత్, రజినీకాంత్, కాళిదాస్, సంధ్య పాల్గొన్నారు.

**డోర్నకల్ /మరిపెడ :** మరిపెడ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో సిఐ రాజ్ కుమార్ గౌడ్,మున్సిపాలిటీ కేంద్రంలోని పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సైదులు,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ,విద్యుత్ కార్యాలయంలో ఏఈ పావని జాతీయ జెండాను ఎగరవేశారు... చిన్నారులకు నోట్ బుక్ పెన్ను అందజేశారు.భారతదేశంలో స్వేచ్ఛగా అందరూ జీవిస్తున్నారంటే,దేశ స్వతంత్రం కోసం ఎందరో ప్రాణాలను త్యాగం చేశారన్నారు..ఆ త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవం గా ప్రతి ఒక్కరూ పండుగల జరుపుకుంటున్నామన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం హక్కులను పొందగలుగుతున్నామన్నారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ఐ,ఎ ఎస్సై,కానిస్టేబుల్ లు, మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ రెడ్డి,మున్సిపాలిటీ అధికారులు,15 వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,తాసిల్దార్ కార్యాలయం అధికారులు, విద్యుత్ అధికారులు,ఇంకా పాల్గొన్నారు.

**ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు...**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలువురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో బాగంగా కోర్టు ఉద్యోగులు ఏవో అనిత వాణి, సూపరింటెంట్ సదానందం, జూనియర్ అసిస్టెంట్లు శాంత, రాజశ్రీలు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. వీరికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరేల చేతులమీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై ప్రశంసా పత్రాలు అందుకోవడం పట్ల తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో...**

**ములుగు :** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగ జ్యోతి హాజరు కాగా పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పునాదుల మీద దేశం నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, రామసాయం శ్రీనివాస్ రెడ్డి, అశోక్, ఇర్ప విజయ, గొట్టిముక్కల ఈశ్వరి, ప్రదీప్ రావు, ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, వేల్పుల సత్యనారాయణ, గరిగె రఘు, గొర్రె సమ్మయ్య, బైకాని ఓదెలు, దూడబోయిన శ్రీనివాస్, ఎండీ యూనిస్, కోల వెంకన్న, కళాలి అనిల్, రాస మల్ల సురేందర్, అజ్మీర యశ్వంత్, దొడ్డ వెంకటరెడ్డి, గండ్రాతి దామోదర్, దాసరి రమేష్, కుమార్, పాలెపు శ్రీనివాస్, బైకాని సాగర్, పోరిక విజయరాం నాయక్, దుర్గం రమణయ్య, మాదం సాగర్, రామ్ దాస్, కోగిల మహేష్, ఆదిరెడ్డి, ముడతనపల్లి మోహన్, చిట్టి బాబు, బూజారవు, చంద్రబాబు, రఘు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో కార్యాల వద్ద ఎంపీడీవో సుజాత,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై భీమనమోని యాదయ్య, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఇగ్బాల్, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం విజయలక్ష్మి, రైతు వేదిక వద్ద ఏ ఈ ఓ మౌనిక, సబ్ స్టేషన్ వద్ద ఏఈ మురళీకృష్ణ, ఎమ్మార్సీ భవనం వద్ద ఎంఈఓ అంజయ్య, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ సక్కు భాయ్, వివేకానంద యూత్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు వారాల పెద్ద రామచంద్రయ్య యాదవ్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం వద్ద అధ్యక్షుడు విగ్రహాల దైవాచారి, లు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.

**ఉత్తమ అవార్డు అందుకున్న డిఇఇ జీవన్ సింగ్**

**చింతపల్లి :** మండల కేంద్రంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డి ఇ ఇ గా పనిచేస్తున్న జీవన్ సింగ్ ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడమే గాక, అమ్మ ఆదర్శ పాఠశాల, మనబడి మన ఊరు, భవనాలను సకాలంలో నిర్మింపజేయడంలో ప్రభుత్వ, ప్రజల మన్నలను పొందాడు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ఉత్తమ ఇంజనీరు అవార్డుకు ఎంపిక చేశారు.76వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ పి. శరత్చంద్ర పవర్,కలెక్టర్ ఇలా త్రిపాటి చేతుల మీదుగా ఆదివారం ఉత్తమ అవార్డును అందుకున్నారు. డీఈఈ జీవన్ సింగ్ ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ఇ ఇ రామచంద్రారెడ్డి, మండల వివిధ శాఖల అధికారులు జీవన్ సింగ్ ను అభినందించారు.


మోటార్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట పట్టణంలో**

సూర్యాపేట పట్టణ లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద అసోసియేషన్ కార్యాలయం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు అందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి పనిచేయాలని, యూనియన్ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జంగం మహేష్, చింత ప్రదీప్, కప్పల ఉపేందర్, షేక్ షారుక్,డిజె కరుణాకర్, గోదాల సైదులు, టిఆర్ ఎస్ సైదులు, కోడి సైదులు, మొండికత్తి వెంకన్న, పాపయ్య, చిన్ని, బడుగుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 45 వ వార్డులో మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.









# రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు త్రివర్ణ పతాకాల ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా 132 – జీడిమెట్ల డివిజన్లోని బీరప్ప నగర్, ప్రసూన్న నగర్ నందు నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ప్రజల హక్కులను పరిరక్షించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26. రాజ్యాంగం ద్వారా మనకు లభించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

**బీరప్పనగర్‌లో**

132 – జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ నందు నిర్వహించిన 76వ దండంతర దినోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు కాలే గణేష్, బాల మల్లేష్, సత్యనారాయణ యాదవ్, కుంట వేణు, చిన్న, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





**ప్రసూననగర్‌లో..**

132– జీడిమెట్ల డివిజన్ ప్రసూన్న నగర్ నందు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కాలే నాగేష్, బాల మల్లేష్, విజయ్ హరీష్, అల్లావుద్దీన్, షౌకత్, ప్రసాద్, ప్రసూన్న నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి సిద్దులు గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నాగచంద్రారెడ్డి, చీఫ్ అడ్వైజర్ నాగేంద్రబాబు, సలహాదారులు సుబ్బారావు, కాలనీవాసులు సాగర్ రెడ్డి, నాగేశ్వరరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

● పూలే విగ్రహ ఆవిష్కరణలో కడ్తాల్ బీసీ సంఘం అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్



**మహేశ్వరం, జనవరి 26 (నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,పేదప్రజల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే గారి సేవలు మరువలేనివని కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిభా పూలే నూతన విగ్రహాన్ని విగ్రహ దాత కాంటేకార్ తిరుమలేశ్వర్ మరియు స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్ మరియు పలువురు నాయకులు మాట్లాడుతూ ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజున మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం చదువు అవసరాన్ని 1850 వ సంవత్సరంలోనే మొదటగా గుర్తించిన మహాత్మ జ్యోతిరావు పూలే విద్యను అందరికీ చేరువ చేసేందుకు తన జీవితమంతా కృషి చేశారని తెలిపారు.అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయజెండా ఆవిష్కరించిన ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయా గీతాలాపన చేశారు. ఈ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి, ఎల్లికట్ట గ్రామాల్లో పర్యటించిన ఉప్పల వెంకటేష్



**మహేశ్వరం, జనవరి 26 (నినాదం న్యూస్):** కల్వకుర్తి మండలంలోని తొటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూడు కుటుంబాలను పరామర్శించి వారి పిల్లల చదువుకు పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానని చెప్పడంతో పాటు మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అదేవిధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయానికి మరియు హనుమాన్ దేవాలయానికి తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు మధు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు గణేష్ మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి %ఎతీం% నాయకులు బీమ్ బీమయ్య గుమకొండ రాజు కిషోర్ రామకృష్ణ ఆంజనేయులు పూరి రమేష్ ప్రవీణ్ కృష్ణ నాగరాజు పర్వతలు ఆనంద్ శ్రీను నాయక్ మాజీ సర్పంచ్ సుశీల హనుమంత్ యానాక్ రమేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీరుఖాన్ పేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహేశ్వరం, జనవరి 26 ( నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరుఖాన్‌పేటలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓం ప్రగతి పరస్పర సహకార సంఘం సభ్యురాలు కాకి పద్మ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందన్నారు 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తర్వాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తగా ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యం అవతరించిందన్నారు. గణతంత్ర దినోత్సవం రోజు జెండా ఎగురవేయుడకే కాదు గుండె నిండా దేశభక్తిని నింపుకొని మన జాతీయ గీతం అదే స్ఫూర్తిలో నియోజకవర్గంలో పలు ప్రాంతంలో జనగణమనను కొనసాగిస్తూ ప్రజలలో దేశభక్తిని పెంపుదిస్తాయి అన్నారు. మరోవైపు చెక్కు చెదరని సంస్కృతి వైభవాన్ని కొనసాగిస్తున్నన్నారు ప్రజలలో ఐకమత్యం దేశానికి పెంపొందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి పుష్పమ్మ. ప లుస నిఖిత. మడుగుల భార్గవి. కాకి మంజుల. పెద్ద మోని వై దేవి. వెంకటమ్మ జ్యోతి చంద్రశేఖర్ సుధాకర్ రెడ్డి కాకి నరసింహ ముదిరాజ్. కర్ని వెంకటేష్ బొమ్మరాజు రాములు. కాకి వెంకటేష్ కొర్ని జంగయ్య కాకి లక్ష్మయ్య సత్తయ్య గండు నరసింహ బిక్షపతి ఆలూరి కృష్ణయ్య నోముల యాదయ్య కృష్ణ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లాంఛనంగా ప్రారంభమైన ప్రభుత్వ పథకాలు





**కొల్చారం, జనవరి 26( నినాదం న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఇందిరమ్మ పథకాలను లాంఛరంగా ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల అందజేత కార్యక్రమం ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ గఫర్ మియా అధ్యక్షత వహించగా, మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో 69 మందికి నూతన రేషన్ కార్డులు, 85 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 84 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 348 మందికి రైతు భరోసా పథకాలు మంజూరు అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ సూచనలను పాటిస్తూ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తల సమిష్టి కృషితో ఈ నాలుగు పథకాల అమలుకు ఆదివారం నాంది పలికామన్నారు. రేవంత్ రెడ్డి పథకాలు ప్రకటించింది మొదలు బి ఆర్ ఎస్ నాయకులు అనేక అవాకులు, చివాకులు పేలుతూ అడుగడుగునా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేశారన్నారు. వారు గడిచిన పదేళ్లలో డబుల్



బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చింది లేదని విమర్శించారు. నేడు టిఆర్ఎస్ పార్టీ అవాంతరాలకు ఎదురీదుతూ గణతంత్ర దినోత్సవం సాక్షిగా తెలంగాణలో నాలుగు పథకాలను అమలుపరచామన్నారు. వీటితో పాటు ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మారెల్లి అనిల్ కుమార్, శేఖర్ రెడ్డి, మన్నె రాములు, చంద్రశేఖర్ రెడ్డి, మోతి పాండు, గాజపోయిన అశోక్, లక్ష్మయ్య, అధికారులు డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఏవో శ్వేతాకుమారి, ఆర్ఐ ప్రభాకర్, ఏపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాడవాడలా ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిల పరిధిలోని ఆయా డివిజన్లో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ఎగరవేశారు. వాటిలో (125 డివిజన్ కైసర్ నగర్, బేకర్ గడ్డ ,126 డివిజన్ శివ హిల్స్, మఖ్దుం నగర్ ,127 డివిజన్ గాంధీ నగర్ ,128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ ,129 డివిజన్ కృష్ణ నగర్, కార్తీక్ నేచర్ స్పేస్ , 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,132 డివిజన్ అయోధ్య నగర్) డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోమయ్య.. నీకు సలామ్

● ఓ పేదరాలు లక్ష్మమ్మ ప్రాణాలను కాపాడిన ఆపన్నహస్తం..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి26, (నినాదం న్యూస్):** జర్నలిస్టుల హక్కులు వారి సంక్షేమ సమస్యలపై పోరాడే టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ఓ అభాగ్యురాలి వైద్యం కోసం చేయూతనందించారు. ఆయన చొరవతో ఆపదలో మేము సైతం ఆదుకునేందు అంటూ పలువురు దాతలు ముందుకు వచ్చారు. హెల్పింగ్ హ్యాండ్స్ అంటూ తమవంతు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవడమే కాకుండా ఆ పేదరాలి ప్రాణం కాపాడారు. హైదరాబాద్ ఎల్బీనగర్ లోని రాక్ టౌన్ కాలనీలో గల ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో గత పదేళ్లుగా స్వీపర్ గా పనిచేస్తున్న లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి వెళ్ళి ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా ఆమె కడుపులో సమస్య ఏర్పడిందని, శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెప్పారు. శస్త్రచికిత్సకు సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. పేదరికంలో ఉన్న లక్ష్మమ్మ అప్పటికే వివిధ రకాల టెస్టుల కోసం 50 వేలు ఖర్చు చేసింది. ఇక ఆపరేషన్ కు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంది. అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య లక్ష్మమ్మ పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి చలించిపోయారు. తన వంతు



సహాయంగా ఐదు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి లకు చెప్పి వారి సహాయం తీసుకున్నారు. అదే విధంగా లక్ష్మమ్మకు అపార్ట్మెంట్ వాసుల నుంచి ఆర్థిక సహాయం కోరుతూ ఆయన వాట్సాప్ గ్రూపులో మెస్సేజ్ పెట్టారు. దీంతో అపార్ట్మెంట్ లో ఉంటున్న 50 కుటుంబాలు స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించారు. ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ వాసులు చేసిన ఆర్థిక సహాయం లక్షా 32 వేల రూపాయలు జర్నలిస్టు మామిడి సోమయ్య, అపార్ట్మెంట్ అసోసియేషన్ కోశాధికారి ఏ.రవీందర్ రెడ్డి కలిసి బాధితురాలు లక్ష్మమ్మ కు అందజేశారు. అదే విధంగా లక్ష్మమ్మ పరిస్థితిని ఎల్బీనగర్ కి చెందిన ప్రముఖ సోషల్ వర్కర్స్ దోసపాటి రాము, యశస్విని లకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి తమవంతు సహాయంగా లక్ష రూపాయలు ఇచ్చారు. దాతలు చేసిన ఆర్థిక సహాయంతో కామినేని ఆసుపత్రిలో అడ్మిట్ అయిన లక్ష్మమ్మకు రెండు రోజుల్లో శస్త్రచికిత్స చేశారు. ఈ పరిస్థితి తెలుసుకున్న ఆసుపత్రి యాజమాన్యం కూడా లక్ష్మమ్మ ఆపరేషన్ కు అయిన ఖర్చులో కొంత తగ్గింపు చేసింది. ప్రస్తుతం లక్ష్మమ్మకు శస్త్రచికిత్స జరిగి క్షేమంగా ఉంది. ఇదిలా ఉండగా లక్ష్మమ్మకు మరికొంత ఆర్థిక సహాయం చేయడానికి కొందరు రాక్ టౌన్ కాలనీ వాసులు సైతం ముందుకు వచ్చారు. మానవత్వం ఉన్న కొంతమంది కాలనీ వాసులు తమకు తోచిన సహాయం చేశారు. లక్ష్మమ్మ పట్ల ఇంతటి సానుభూతి రావడానికి కారణం.. కరోనా సమయంలో పనులు లేక పస్తులు ఉంటున్న పేదలకు, వలస కూలీలకు ఆమె ఆమె అన్నం పెట్టింది. ఆమె ఓ సాధారణ కార్మికురాలే అయినా, ఆమె చేసిన సహాయం స్ఫూర్తిదాయకం. అంతేకాకుడా అందరితో కలివిడిగా ఉండడం, ఆమె చేసే మంచి పనులు ఆమెను ఈ విధంగా ఆదుకున్నాయని చెప్పవచ్చు..

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**మహేశ్వరం, జనవరి 26 (నినాదం న్యూస్)**

వాసవి పరస్పర సహకారపు సంఘం లాల్ దర్వాజ గౌలిపుర వారి ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు బొంతుల శ్రీనివాస్ గుప్త గారిచే పతాకావిష్కరణ గావించడమైనది కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నాగరాజు గుప్త కోశాధికారి శ్రీరాం కోటయ్య గుప్త మరియు ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల నరసింహులు గుప్త శ్రీధర మల్లికార్జున గుప్త మరియు సంస్థ సభ్యులు ఇరుకుల బిక్షపతి గుప్త గుబ్బ శ్రీనివాస్ గుప్త ముక్క శేఖర్ గుప్తా బెజుగం చంద్రమోహన్ గుప్త పడకంటి వెంకటేష్ గుప్తా ఇతర సభ్యులు పాల్గొన్నారు

## జాతీయ జెండా ఆవిష్కరించిన నర్ల సురేష్




**అల్వాల్, జనవరి 26 (నినాదం న్యూస్)**

అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ సేవ సమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ జెండా ఆవిష్కరణ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. నర్ల సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని ఈరోజు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ సమాజ సేవకై మన వంతు సేవ చేస్తూ మనందరం ఐక్యమత్యంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మన జీవితం సాగించాలని ముఖ్యంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డివిజన్లోని మౌలిక వసతుల కల్పనె ధ్యేయంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులమంతా పనిచేస్తున్నామని సమస్యలేమున్న మా దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు శోభన్ , ఢిల్లీ పరమేష్ జావీద్, డబ్బు రాజు, మధుసూదన్ రెడ్డి, మహేష్, శ్రీదేవి, వర్ష, శ్రీనివాస్ అరుణ్ రమేష్ సతీష్, వెంకటేష్ బసిరుద్దీన్ సత్తన్న మరియు స్థానికులు పాల్గొన్నారు

## జాతీయజెండా ఆవిష్కరించిన కాషా నగేష్



**అల్వాల్, జనవరి 26 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ మారుతీ నగర్ పార్కులో జెండాను ఆవిష్కరించిన ఈస్ట్ ఆనంద్ బాగ్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ కురుమ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివాలయం విగ్రహ ప్రతిష్టాపనకు కవితకు ఆహ్వానం



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** ఆదివారం రోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వగృహంలో దామరగిద్ద మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు గవినోల్ల శ్రీనివాస్ బాపన్ పల్లి గ్రామంలో ఫిబ్రవరి 2న శివాలయం విగ్రహ ప్రతిష్టాపనకు ప్రత్యేకంగా ఆహ్వానించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపన్ పల్లి గ్రామస్తులు యాదగిరి సంతోష్, దొబ్బలి రాములు, దొబ్బలి అంజి, బసపోల్ల వెంకటేష్, దొబ్బలి హన్మంత్, రంగయ్య గౌడ్, దామర్ గిద్ద మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి. సుభాష్, గట్ రెడ్డి పల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందకండి, అండగా ఉంటాం : ప్రణవ్

- అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అండగా ఉంటుంది.
- నియోజకవర్గంలో అట్టహాసంగా పథకాల ప్రారంభం.
- వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.
- ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ప్రణవ్




**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్):**
ప్రజల ఆకాంక్షలను,కళలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని, ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ,ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని ధర్మరాజుపల్లెలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని,అర్హులైన ప్రతి లబ్ధిదారినీకి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఒకే రోజు నాలుగు ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృత్షతలు తెలియజేశారు.ఇదే విధంగా మార్చ్ 31 తారీఖు లోపు అన్ని గ్రామాల లబ్దిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందుతుందని మొదటి విడతలో రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తప్పకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం మీ గడప లోకి వస్తుందని ఆయన తెలిపారు. చెప్పుడు మాటలు వింటే నష్టం జరుగుతుందని పది ఇళ్లలో ఎవరు చేయని అభివృద్ధి ఒక సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చుకుంటూ వస్తుందని దీనిని జీర్ణించుకోలేని కొంతమంది ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆయన పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని గత పాలకులు నేడు రేషన్ కార్డులపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ధర్మరాజు పల్లి గ్రామసభలో ప్రణవ్ కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు భవిష్యత్తులో మా నాయకుడివి నువ్వే అంటూ ఆయనను దీవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం
- ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యాం కిషోర్



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలో ఆర్య వైశ్య యువజన సంఘం తర ఫున ఈ సంక్రాంతి ముగ్గులు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొని విజేతలు అయినటువంటి ఆర్యవైశ్య మహిళా మణులకు ఆదివారం రోజున బహుమతుల ప్రధానం చేయడం చేసారు. అలాగే కైట్ ఫెస్టివల్ కి వచ్చినటువంటి చిన్నపిల్ల లందరికీ గిఫ్ట్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... ముందు ముందు కార్యక్ర మంలో ఆర్యవైశ్య మహిళా మణులు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరసయ్య. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యాం కిషోర్.. మహిళా అధ్యక్షురాలు ముక్క మాధవి ఆర్యవైశ్య సంఘ నాయకులు,మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసమే ప్రభుత్వ పథకాలు

- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్ ):**
ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు ఉన్నాయని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ" ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చింది. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరులకు, రాజ్యాంగ వేత్తలకు, ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. అన్నం పెట్టె రైతన్నను ఆదుకొనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం అందిస్తుంది. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని నేటి నుంచి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్ల ప్రక్రియ పూర్తి అయింది. మన జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం, కార్డులలో మార్పులూ చేర్పుల కోసం సుమారు 40 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను అధికారులు పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుంది.జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించగా జిల్లాలో దాదాపు 2 లక్షల 10 వేల మంది ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. జిల్లాలో 9 డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల 14 లక్షల 82 వేల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలు 125 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది పొందారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 20 వేల 474 మంది పేదలకు ఉచిత చికిత్స అందించాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా 163 చికిత్సలను ప్రభుత్వం చేర్చింది. ఈ పథకం ద్వారా మొత్తం 1837 చికిత్సలకు ఉచిత వైద్యం అందుతోంది. హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఉన్నత ప్రమాణాలను పాటించినందుకు నేషనల్ క్వాలిటీ ఎసురెన్స్ స్టాండర్డ్ అవార్డుకు ఎంపిక అయింది. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించే ప్రతి ఇంటికీ ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఈ పథకంతో మన జిల్లాలో ఇప్పటివరకూ 1 లక్ష 64 వేల 74 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. దీనికి గానూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ 5 కోట్ల 9 లక్షల 91 వేల 851 రూపాయలను సబ్సిడీగా చెల్లించింది. జిల్లాలో 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశాం. మన జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 4 విడతలలో కలిపి 79 వేల 541 మంది రైతులకు 622 కోట్ల 6 లక్షల రూపాయలను రుణ మాఫీ చేయడం జరిగింది. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 68 వేల 488 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం, ప్రతి నెల 396 టన్నుల సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రకటించిన కామన్ డైట్ మెనూను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నాము. హాస్టళ్లలో చదివే విద్యార్థులకు ఒకే రకమైన సమతుల పోషకాహారం అందిస్తున్నాం ఖరీఫ్ సీజన్లో జిల్లా వ్యాప్తంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2 లక్షల 36వేల 805 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది" అని అన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచనలు అందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులకు ఉన్నతాధి కారులకు, పోలీస్ సిబ్బందికి పలువురికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కేంద్ర మంత్రి సంజయ్ కుమార్, పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి, ఏంఎల్ఏ లు కవ్వం పల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మేయర్ సునీల్ రావు, నగర పాలక సంస్థ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ వరగంటి రవి జాతీయ పథకావిష్కరణ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో దేశానికి స్వాతంత్రం వచ్చిందని ఈ సందర్భంగా అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకొని మహాత్మా గాంధీ చూపిన దారిలో నడుస్తూ అహింసనే ఆయుధంగా మార్చుకొని ముందుకు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

**తహసిల్దార్ కార్యాలయంలో.....**
జమ్మికుంట పట్టణంలోని తహసీల్దార్ కార్యాల యంలో ఎమ్మార్వో జి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడు చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలని సమస్య ఏదైనా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ నదీమ్, తోపాటు సీనియర్ అసిస్టెంట్ సర్వేయర్ మనోజ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో......**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎండి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లకు కార్యాలయ సిబ్బందికి ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు వైస్ చైర్మన్ స్వప్నకోటి మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి తో పాటు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో..**
పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాల పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రజలు మాత్మ గాంధీ చూపిన దారిలో నడవాలని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ ప్రతి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొని జీవితాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

**వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో......**
జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి మల్లేశం జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. సందర్భంగా ఆయన మార్కెట్ యార్డులో పనిచేసే కూలీలకు హమాలీల కు అర్థి దారులకు ఖరీదు దారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన వాసవి క్లబ్**

**అధ్యక్షుడు అయితు రమేష్**

**జమ్మికుంట:** పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని హింసకు తావు లేకుండా అహింసతో ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందిస్తామని దానికి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులంతా సహకరించి ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. అనంతరం ప్రతిరోజు ఉదయం వివిధ దినపత్రికలను సరఫరా చేసే భూపతి సంతోష్ అనే యువకుడికి చిరు సన్మానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ గందే ప్రవీణ్ వ్యాంసానీ రమేష్ బాబు గంప సురేందర్ రావికంటి మధుబాబు రావికంటి నీలకంఠం జెర్సీ సుద్దాల శ్రీనివాస్ వాసవి క్లబ్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ...**
**జమ్మికుంట:** హుజురాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్య సదన్ ఆవరణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి నూక శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని మహాత్ముడు చూపిన బాటలో మనమందరం నడవాలని ఆయన అన్నారు. హింసతో ఏది సాధించలేమని అహింసతోనే ఏదైనా సాధించవచ్చునని ఇంత పెద్ద దేశానికి స్వాతంత్రం అహింస ద్వారా సాధించి అహింస గొప్పతనాన్ని చాటిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుద్దాల హరిశంకర్ గర్రెపల్లి శ్రీనివాస్ నార్ల రాజేందర్ నార్ల శ్రీనివాస్ కటకం శ్రీనివాస్ ఎర్రం రాజన్న శీల శ్రీనివాస్ శీల రాజేంద్రప్రసాద్ బాలకృష్ణమూర్తి అధ్యక్షులు నాగరాజు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంట:** వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అఖిలాండం ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో రోజురోజుకు హింస పెరిగిపోతుందని మహాత్ముడు చూపిన అహింస మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అప్పుడే దేశం బాగుంటుందని వారు తెలిపారు. భవిష్యత్తులో మహాత్ముడు చూపిన బాటలో నడిస్తే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని అహింస లేని దేశంగా భారతదేశాన్ని మనం తీర్చిదిద్దుకోవాలని వారు అన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జమ్మికుంట:** జమ్మికుంట ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఫెర్టిలైజర్స్ స్ట్రీట్ లో ఘనంగా నిర్వహించారు. ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ అధికారి ఎండి ఖాదర్ హుస్సేన్ హాజరయ్యారు. అనంతరం అధ్యక్షుడు మధు పతాకావిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారతదేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయం పైన ఆధారపడి ఉంటారని రైతు లేనిదే రాజ్యం లేదని వారు అన్నారు. రైతులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహాత్ముడు చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలని ఏ సమస్యనైనా శాంతియుతంగా పరిష్కరించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిదురాల భాస్కర్ కోశాధికారి చిదురాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు దోమకుట్ల రాజు తో పాటు పలువురు వ్యాపారస్తులు గుమస్తాలు పలు సంస్థలు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**వెల్గటూర్ :** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల చిన్నారులు స్వాతంత్ర సమర యోధుల వేషధారణలో వారికి ఘన నివాళులు అర్పించారు. ప్రతి గ్రామంలో ఊరు వాడ అమరవీరుల, భారతదేశ నినాదాలతో మారుమోగిపోయాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ పుర ప్రముఖులను అలరించాయి. పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు భారతదేశ అమరవీరులను,వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

## ఊసరవెల్లి సునీల్ రావు వ్యక్తి గత దూషణలు మానుకో



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్ ):**
నిన్నటి వరకు బిఆర్ఎస్ లో ఉండి ఇప్పుడు బిజెపిలో చేరగానే తన తప్పు ఒప్పులను కప్పిపుచ్చు కునేందుకు కరీంనగర్ మేయర్ సునీల్ రావు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ,వ్యక్తి గత దూషణలు మాట్లాడుతూ,తను పూట గడుపుకునేందుకు బిజెపిలో మెప్పు పొందేందుకు చేరినారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు అన్నారు. హోటల్ తారక్ లో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశం లో రామకృష్ణ రావు మాట్లాడుతూ,సునీల్ రావు గత ఐదు నెలల నుండి బిజెపి పార్టీ మంత్రి సంజయ్ తో మంతనాలు జరిపిన విషయం మేము ముందుగానే తెలిసిన మేము ఏనాడూ ఇబ్బంది పెట్టలేదు, మొదట కాంగ్రెస్ లో ఉన్నప్పుడు జగపతి రావు,ఎమ్మెస్సార్, ను తమ గురువులని వాళ్ళకే పంగ నామాలు పెట్టాడు, వాళ్ళ దయాభిక్షతో కాంగ్రెస్ లో ఉన్నత పదవులతో లబ్ది పొంది ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీలో చేరి మాజీ ఎంపీ వినోద్ కుమార్, కెసిఆర్, కెటిఆర్ సహకారంతో కరీంనగర్ మేయర్ పదవిని సొంతం చేసుకుని ఏ రాజకీయ నాయకుల దగ్గరనైనా కార్పొరేటర్ల దగ్గర నుంచి 15% కమిషన్ ఇచ్చిన తర్వాతేనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.. అంతేకాక ఆయన మొదటి పౌరుడు అని సంగతే మరిచిపోయి కరీంనగర్ పట్టణ ప్రజలకు చేసింది ఏమీ లేక గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ నీతులు వల్లిస్తున్నారు. వ్యకిగత దూషణలు చేయడం దారుణమాని మండి పడ్డారు.మీరు గత ఐదు సంవత్సరాల నుండి గంగుల కమలాకర్ తో తిరుగుతున్నప్పుడు ఇలాంటి విషయాలు మీకు గుర్తు రాలేదా ఇప్పుడు ఎందుకు బయట పెడుతున్నారు.. గంగుల కమలాకర్ కార్పొరేట్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి మన కరీంనగర్ పట్టణ ప్రజలలో ఒక అభిమాన ముద్ర వేసుకున్నారు.. మీలాగా తిన్నింటి వాసాలు లెక్కపట్టే పని చేయలేదు.. ఇప్పటికైనా మీరు గంగుల కమలాకర్, మా పార్టీ నాయకుల పై దూషణలు మానలని హెచ్చరించారు.

## ముంజంపల్లిలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాల అమలుకు శ్రీకారం



**కరీంనగర్, జనవరి 26 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథ కాల అమలు కార్య క్రమం మానకొండూరు మండలంలోని ముంజం పల్లి గ్రామంలో ఆది వారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పథకాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ప్రథమ విడత అనుబంధాలను అందజేశారు. గ్రామస్థుల సమక్షంలో పతాక శ్రేణిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామ , మండలం అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు.సభను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ప్రజల ఆశయాలను నిలబెట్టే సంకల్పంతో పని చేస్తున్నదన్నారు. "ఇది మీ అందరి ప్రభుత్వం. మీ విశ్వాసంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది. సంక్షేమమే మా ధ్యేయం, అభివృద్ధి మా లక్ష్యం" అని ఆయన అన్నారు.కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లకు మరియు పథకాల లబ్ధిదారులకు ఆర్థిక సహాయాల వితరణ వంటి కార్యక్రమాలను ఈ నాలుగు పథకాల కింద అమలులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- భారీగా తరలివచ్చిన ప్రజలు
- నిరుపేదలకు సేవ చేయడమే దుర్గ హాస్పటల్ లక్ష్యం
- హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్‌కుమార్ గౌడ్



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత మెగా బిఎండి క్యాంప్ విజయవంతం అయినట్లు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత అర్థో బిఎండి క్యాంప్ శిబిరానికి విశేష స్పందన లభించిందని.కీళ్ల ,ఎముకలకు సంబందించిన పరీక్షలను వైద్యులు డాక్టర్ రాజేష్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలతోపాటు ఇతర మండలాలకు చెందిన ప్రజలు సైతం ఉచిత వైద్య శిబిరానికి భారీగా తరలి రావడంతో ఆసుపత్రి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈ ఉచిత మెగా విద్యా శిభిరాన్ని జమ్మికుంట మున్సిపల్.వైస్ చైర్మన్ దేశిని.స్వప్న-కోటి సందర్శించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు.ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిచడం అభినందనీయమని కొనియాడారు.ఆస్పత్రిలోకి వచ్చిన వారికి ఉచిత బి ఎండి పరీక్షలు నిర్వహించడంతో పాటు షుగర్ టెస్ట్ ,ఈసీజీ, యూరిక్ యాసిడ్ పరీక్షలు నిర్వహించామని ఈ బిఎండి పరీక్షలు బయట చేయించు కున్నట్లయితే దాదాపు 5 వేల రూపాయల వరకు ఖర్చు అవుతాయని , ఈ శిబిరం లో వారికి ఉచిత పరీక్షలు చేయడంతో పాటు మందులు కూడా ఉచితంగా ఇచ్చామని, ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ ఉచిత మెగా క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందని,రానున్న రోజుల్లో కూడా ఇలాంటి ఉచిత మెగా క్యాంపులు ఏర్పాటు చేస్తామని దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ గౌడ్ తెలిపారు.వయసుతో సంబంధం లేకుండా కీళ్ల నరాలకు సంబందించిన సమస్యలు వస్తున్నాయని,క్యాంప్ కు వచ్చిన ప్రజలకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని ప్రముఖ ఆర్థో డాక్టరు రాజేష్ కుమార్ తెలిపారు.క్యాంపుకు విచ్చేసిన వివిధ గ్రామాల ప్రజలు ఆసుపత్రిలో నిర్వహించిన పరీక్షల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జనవరి 26 (నినాదం న్యూస్):**
గణతంత్ర దినోత్సవము సందర్భంగా జనవరి 26న ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా కార్యాచరణ ఉండాలని రూపొందించామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూటికి నూరు శాతం అమలు కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీని బహదూర్ ఖాన్ పేట గ్రామంలో లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు ధృవపత్రాలను నరేందర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో 2014 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పేద ప్రజల సౌకర్యార్థం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ లు అందించలేదని, రైతుబంధు కాస్త భూస్వాముల బంధుగా మారిందని ఆరోపించారు. దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న అంశం రాష్ట్ర ప్రజలందరికీ శు భసూచకం అన్నారు. కొత్తగా లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. లబ్ధిదారు ఇల్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని కోరారు.ఎంపీడీవో సంజీవరెడ్డి, ఎంపి ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంర్ ఓ రాజు,ప్రత్యేక అధికారి వినయ్ సాయి,ఎంఏఓ సత్యం, ఏపిఓ శోభరాణి , పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్తులు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,మండల్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం బాపు రెడ్డి, జగ్గరి కన్నయ్య, మండల్ కార్యదర్శి కక్షపాక మురళి, గ్రామ అధ్యక్షుడు బూర్గు తిరుపతి గౌడ్, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

# బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే షాకవుతారు..!



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..** బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**అధిక బరువు తగ్గుతారు..** బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

**కంటి చూపు మెరుగు పడుతుంది..** బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు.

# ఆరోగ్యానికి భరోసానిచ్చే అరటిపండు.. కొందరికి చేటుచేస్తుందని తెలుసా?

అవని




అనేక పోషకాలతో నిండిన అరటిపండు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఎనర్జీ బూస్టర్‌గానూ పనిచేస్తుంది. దీనిని రోజూ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి6, ఫాస్ఫరస్ వంటి విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. జీర్ణశక్తిని బలోపేతం చేయడంతోపాటు ఎముకల బలానికీ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ముందు ఉంటుంది. బరువుతోపాటు రక్తంలో చక్కెరనూ నియంత్రణలో ఉంచుతుంది. అయితే.. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అరటిపండు.. కొందరికి అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా బాధితులూ.. అరటిపండుకు దూరంగా ఉంటేనే మంచిది. అలాంటివారు అరటిపండు తింటే.. అలర్జీ రియాక్షన్స్ ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా అరటిపండును మితంగానే తీసుకోవాలి. ఎక్కువగా తింటే.. మలబద్ధకం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, కడుపుబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశమూ ఉంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అరటిపండును ఎక్కువగా తినకూడదు. ఇందులో పొటాషియం అధికంగా లభిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే.. మూత్రపిండాలకు పొటాషియాన్ని విసర్జించడం కష్టమైపోతుంది. అరటిపండులో ఉండే పొటాషియం.. బీపీ బాధితులకు చేటు చేస్తుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పండును తినకుంటేనే మంచిది. అధిక బరువుతో బాధపడేవారు, బరువు తగ్గుదామని అనుకునేవారు కూడా అరటిపండును ఎక్కువగా తినకూడదు. అరటిపండులో ఫ్రక్టోజ్ ఎక్కువ. దీంతో.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అవి కొవ్వుగా మారి.. మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటిపండులో చక్కెర శాతం ఎక్కువ. అందువల్ల.. మధుమేహ రోగులకు ఇది అంతగా మేలు చేయదు. కాబట్టి, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు దీన్ని పక్కనపెట్టడమే మంచిది.

# రక్తహీనత సమస్య ఉందా.. వీటిని తింటే రక్తం ఎక్కువగా తయారవుతుంది..!

ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్య చాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**జున్ను, బ్రౌన్ రైస్..**
జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.



**పాలకూర జ్యూస్..**
రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు.


అదేవిధంగా బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

**దానిమ్మ పండ్లు..**
దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది. తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

నినాదం మార్కెట్ NINADAM MARKET

# వెలుగులోకి నయా స్కామ్.. పంక్చర్ పేరుతో మీ జేబుకు చిల్లు


ప్రస్తుత రోజుల్లో ఎదుటివారిని మోసగించి డబ్బును కాజేసే వారి సంఖ్య పెరుగుతుంది. ముఖ్యంగా అవసరంలో ఉంటే మనం ఏది చెబితే అది విని డబ్బు ఇస్తారని మన అవసరాన్నే అవకాశంగా తీసుకునే వారు చాలా మంది ఉంటారు. మనం వాడే బైక్ గానీ, కారు గానీ అనుకోని సందర్భంలో పంక్చర్ పడితే ఎటు వెళ్లాలో తెలియక పంక్చర్ షాపును సంప్రదించి ఎంత ఖర్చయినా పంక్చర్ వేపిస్తూ ఉంటారు. అయితే పంక్చర్ సమయంలోనే మోసం చేసే నయా టెక్నిక్ వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పంక్చర్ స్కామ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ప్రతిరోజూ స్కామర్‌లు సాధారణ ప్రజలను మోసగించడానికి, వారి నుండి డబ్బు సంపాదించడానికి వినూత్నమైన స్కామ్‌లను ప్లాన్ చేస్తారు. తాజాగా కోరేగావ్ పార్క్‌లో కొత్త తరహా టైర్ పంక్చర్ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ మోసానికి ఓ యువకుడు బలి అయ్యి 6500 రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇటీవల కాలంలో పూణేలో ఇలాంటి అనేక కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పూణే పోలీసులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నారు. పూణేకు చెందిన ఓ యువకుడు తన కుటుంబంతో కలిసి ఘోర్‌పాడి



మీదుగా కల్యాణినగర్‌కు వెళ్తున్నాడు. ఆ సమయంలో తన కారు టైర్‌లో గాలి తక్కువగా ఉండడం గమనించాడు. దాంతో ఇక ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొంత దూరంలో ఉన్న పంక్చర్ రిపేర్ షాపుకు వెళ్లి పంక్చర్ రిపేర్ చేయించాడు. ముఖ్యంగా పంక్చర్ రిపేర్ షాప్‌ను సంప్రదించినప్పుడు మెకానిక్ టైర్‌ని తనిఖీ చేసి టైర్‌లో ఒకటి కంటే ఎక్కువ పంక్చర్‌లు ఉన్నందున దాన్ని రిపేర్ చేయడానికి లిక్విడ్ సీలెంట్‌ని ఉపయోగించమని అతనికి సలహా ఇచ్చాడు. ఆ తర్వాత ఒక్క టైరు మాత్రమే పంక్చర్ అయినప్పటికీ నాలుగు టైర్లకు సీలెంట్ చేసుకోవడం ఉత్తమమని సూచించాడు. ఒక లిక్విడ్ సీలెంట్ బాటిల్ ధర రూ.1599గా పరిగణించి నాలుగు లిక్విడ్ సీలెంట్ బాటిళ్లకు మొత్తం రూ.6,500 వసూలు చేశాడు. మొత్తం సంఘటన తర్వాత, బాధితుడు తనకు టైర్లకు అవసరం లేకపోయినా మిగిలిన మూడు టైర్లకు కూడా ఈ లిక్విడ్ సీలెంట్‌ను ఉపయోగించమని మెకానిక్ తప్పుగా సూచించాడని గ్రహించాడు. ఇంకేం చేయలేక సైలెంట్ అయ్యాడు.

**మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**
మీ కారు లేదా ఏదైనా ఇతర వాహనం పంక్చర్ అయినట్లయితే, కంగారు పడకూడదు. సరిగ్గా ఏమి జరిగిందో మీరే చూసుకోండి. మీరు దానిని మీరే తనిఖీ చేయడం ఉత్తమం. ఎన్ని పంక్చర్లు ఉన్నాయో లెక్కించాలి
మీ వాహనాన్ని నమ్మకం ఉన్న పంక్చర్ రిపేర్ షాప్ వద్ద ఆపి పని చేసే సమయంలో జాగ్రత్తగా చూసుకుని అంత సవ్యంగా నిర్ధారించుకోవాలి. అత్యవసరంగా ఎక్కడికైనా వెళ్లాలని తొందరపడి కారులో అదనపు పనులు చేయకుండా జాగ్రత్త పడాలి.
అలాగే పంక్చర్ వేసే ముందే దానికి ఎంత డబ్బు ఖర్చు చెల్లించాలో? అడగాలి. తద్వారా మీరు పని పూర్తయిన తర్వాత అదనపు డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉండదు.

# ఏఐలో ప్రభుత్వం పెట్టుబడి..? ఆ రంగం అభివృద్ధే లక్ష్యం




మరో వారం రోజుల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో పలు బడ్జెట్ నిర్ణయాలపై నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేంద్ర బడ్జెట్ 2025లో భారతదేశం అంతటా రోగనిర్ధారణను మెరుగుపరచడం, వ్యాధులను నివారించడం, ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ 2025లో ఆరోగ్య రంగం ఎలాంటి అంచనాలు వేస్తుందో? ఓసారి తెలుసుకుందాం. పస్తుత రోజుల్లో చాలా రంగాలను ఏఐ శాసిస్తుంది. ముఖ్యంగా మెడికల్ డయాగ్నస్టిక్స్, చికిత్సకు సంబంధించిన ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్మిస్తోంది. భారతదేశం ఇప్పటికీ వివిధ ప్రజారోగ్య సవాళ్లతో పోరాడుతూనే ఉంది. 2025 యూనియన్ బడ్జెట్‌లో ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణలో పెట్టుబడుల ద్వారా ఆరోగ్య సమస్యల పరిష్కారాలను స్వీకరించడానికి, ముఖ్యంగా ఈ రంగంలో క్లిష్టమైన అంతరాలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక అవకాశం ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఇప్పటికే సక్సెస్ అయినందున, ప్రస్తుతం వ్యాధులను నివారించడానికి ఏఐ సాంకేతికతలను ఏకీకృతం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటున్నారు. నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల భారం పెరుగుతున్న నేపథ్యంలో క్రిటికల్ కేర్‌ను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చే ఏఐ ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రాధాన్యత భారత ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి కృషి చేస్తోంది. అలాగే ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రజారోగ్యాన్ని మరింత సమగ్రంగా పరిశీలించడానికి, కృత్రిమ మేధస్సును ఏకీకృతం చేయాలని నిపుణులు కోరుతున్నారు. దేశంలో 275 మిలియన్ల మంది ప్రజలు దృష్టి లోపం, అంధత్వంతో బాధపడుతున్నారు. ఇందులో 9.2 మిలియన్లు డయాబెటిక్ రెటినోపతి, 11 మిలియన్లు గ్లాకోమా మరియు 36 మిలియన్లు ఏఎండీతో ఉన్నారని పేర్కొంటున్నారు. దేశంలో 60 శాతం మరణాలకు నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు కారణమవుతున్నాయి. స్ట్రోకులు, మూత్రపిండాల వ్యాధులు, మధుమేహం, రక్తపోటు వల్ల వచ్చే సమస్యల నుంచి ప్రాణాపాయం నివారించవచ్చు. ఆరోగ్య సంరక్షణ విషయానికి వస్తే భారతదేశం గ్లోబల్ సూపర్ పవర్, మెడికల్ టూరిజంలో అగ్రగామిగా ఉంది. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, తక్కువ ఖర్చుతో కూడిన చికిత్సలతో ప్రపంచవ్యాప్తంగా రోగులను ఆకర్షిస్తోంది. ఆరోగ్య చికిత్సా విధానాలను ముందస్తుగా గుర్తించే సాంకేతికతలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రభుత్వం మన దేశ ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని, ఫలితాలను స్థాయిలో బలోపేతం చేస్తుందని వివరించారు. రెటీనా స్క్రీనింగ్, ప్రిడిక్టివ్ డయాగ్నస్టిక్ టూల్స్ వంటి ఏఐ-ఆధారిత పరిష్కారాలు, నివారించేలా మరణాలను గణనీయంగా తగ్గించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. దీర్ఘకాలిక ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తాయి. 2025-26 యూనియన్ బడ్జెట్‌లో ఇలాంటి కార్యక్రమాలను చేర్చడం ద్వారా ప్రభుత్వం మరింత సమర్థవంతమైన, సాంకేతికతతో కూడిన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ వైపు పరివర్తనను వేగవంతం చేయవచ్చు.

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ దాడులు

## - ప్రతి వారం వేలల్లో కేసులు

భారతదేశంలో సైబర్ దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలను మోసగించి వారి ఖాతాల్లో సొమ్మును తస్కరించేందుకు ముష్కరులు శతవిధాలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఓ నివేదిక సైబర్ దాడుల జోరును విశ్లేషించింది. ప్రతి వారం సుమారు 3291 సైబర్ నేరాల కేసులు నమోదవుతున్నాయంటూ బాంబు పేల్చింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో సైబర్ దాడులపై వచ్చిన నివేదిక గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశంలో డిజిటల్ పేమెంట్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నగదు లేకుండా చేసే లావాదేవీలపై ప్రజల్లో నమ్మకం పెరగడంతో ప్రతి చోటా డిజిటల్ పేమెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చిన యూపీఐ పేమెంట్లు భారతదేశంలో లావాదేవీల విప్లవం మొదలైంది. అయితే మంచి ఉన్న చోటే చెడు ఉంటుందన్న చందాన డిజిటల్ పేమెంట్లు ద్వారా మోసగించే వారి సంఖ్య పెరుగుతుంది. ఇటీవల విడుదలైన చెక్ పాయింట్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన నివేదికలో సైబర్



దాడులు ఆందోళనకరమైన పెరుగుదలను నమోదు చేస్తున్నాయని పేర్కొంది. భారతీయ సంస్థలు గత ఆరు నెలల్లో ప్రతి వారం సగటున 3,291 దాడులను ఎదుర్కొంటున్నాయని పేర్కొంది. ఇది ప్రపంచ సగటు వారానికి 1,847 దాడుల కంటే దాదాపు రెట్టింపు అని పేర్కొంది. చెక్ పాయింట్ సాఫ్ట్వేర్ నివేదికలో ఆరోగ్య సంరక్షణ రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని పేర్కొంది. 2024లో వారానికి 8600 పైగా దాడులు జరిగాయి. రెండవ అత్యంత దెబ్బతిన్న రంగం విద్య, ప్రభుత్వ రంగాలు ఉన్నాయని పేర్కొంది. 2025లో సైబర్ సెక్యూరిటీ అనేది నెట్‌వర్క్‌లను రక్షించడం మాత్రమే కాకుండా సిస్టమ్స్, సంస్థలపై నమ్మకాన్ని కాపాడుకోవడంలో కీలక చర్యలను తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా స్టేట్ ఆఫ్ గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ 2025 ప్రకారం ప్రజలను బెదిరించి మోసం చేసే వారి సంఖ్య పెరుగుతుందని పేర్కొంది. మే 2024లో అత్యంత దిగ్భ్రాంతికరమైన సంఘటన ఒకటి జరిగింది. ఒక భారీ ఉల్లంఘన 500 జీబీ సున్నితమైన బయోమెట్రిక్ డేటాను బహిర్గతం చేసింది. ఇందులో ప్రజల వేలిముద్రలు, వ్యక్తుల ముఖ స్కాన్లు ఉన్నాయి. పోలీసులు, పబ్లిక్ వర్కర్లకు సంబంధించిన ఈ డేటా ఎన్నికల సీజన్లో తప్పుడు చేతుల్లోకి వెళ్లింది. భారతదేశానికి సంబంధించిన క్లిష్టమైన వ్యవస్థలు ఎంత పేలవంగా రక్షించబడతాయో? ఈ ఉల్లంఘన వెల్లడించింది. సైబర్ నేరగాళ్లు డబ్బును దొంగిలించడంతో పాటు ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి నకిలీ వీడియోలు, తప్పుడు సమాచారాన్ని ఉపయోగిస్తున్నారు. పని కోసం ఉపయోగించే వ్యక్తిగత పరికరాలు సులభమైన లక్ష్యాలుగా మారుతున్నాయని, కాలం చెల్లిన వ్యవస్థలు పరిస్థితిని మరింత దిగజార్చాయని నివేదిక వెల్లడించింది. కాబట్టి దీన్ని అరికట్టడానికి ప్రభుత్వాలు వేగంగా చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వ్యక్తిగత సిస్టమ్స్‌ను భద్రపరచడం, అలాగే ఆ సిస్టమ్స్‌ను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయడం, రౌటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్ల వంటి బలహీనమైన ప్రదేశాలను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు.

# సంపదను సృష్టించి ప్రతీ పైసా పేదలకు పంచుతాం

- 4 పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు
- ఇండ్ల లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుంది
- నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి





**ఖమ్మం, జనవరి26 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని నేడు అమలు చేసుకున్న పవిత్రమైన రోజు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మన రాజ్యాంగం బలమైన పునాదులు వేసిందని అన్నారు. మన విధులు, జీవన విధానం, మనకు ఉన్న హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ బావ స్వేచ్ఛకు సంపూర్ణ హక్కు కలిగిస్తూ భారత రాజ్యాంగం అమలు చేసుకున్నా మని, ఇది మన జీవన విధానమని అన్నారు. నేడు మంజూరు పత్రం ఇచ్చిన ప్రతి రైతుకు, రైతు కూలీ బ్యాంకు ఖాతాలో సోమవారం నిధులు జమ అవుతాయని అన్నారు. గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, తమ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేసి చూపించామని, సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసామని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రణాళికలు తయారు చేశామని, ప్రభుత్వంలో అవకాశమున్న ప్రతిచోట మహిళలకు ఆదాయం లభించేలా చర్యలు చేపట్టామని అన్నారు.త్వరలోనే రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ , గత ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకుతులం చేసినప్పటికీ ఆర్థిక పరిస్థితులను బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు పథకాలు రాని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హత ఉంటే తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకొని రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంత రాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డితో కలిసి కలెక్టర్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. పరేడ్ మైదానంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ... కలెక్టర్ మాట్లాడారు. ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ, హరితతెలంగాణ, స్వచ్ఛ తెలంగాణ మరియు జలసిరుల తెలంగాణ వైపు కదులుతోందని తెలిపారు. నారాయణపేట చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిందని, తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను రూపొందిస్తూ అమలు చేస్తోందన్నారు. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయం సృష్టించేలా. మన తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. ఈ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించ తలపెట్టడం జరిగిందని, ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ 2024 లో భూత్పూర్ రిజర్వాయర్లలో 1.31 నీటిని నింపి లిఫ్ట్ కింద 921 ద్వారా 21,400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడ జరిగిందని, అలాగే మార్గ మధ్యలో గల 33 ట్యాంకులను కాలువల ద్వారా నింపడం జరిగిందినీ, అంతేకాకుండా, నారాయణ పేట జిల్లాలోని 13 మండలాల్లో ట్యాంకులు పథకాల ద్వారా ఖరీఫ్ 2024 లో 50,350 ఆయకట్టుకు సాగునీరు అందించడజరిగిందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల జీవనోపాధి మహిళా సాధికారత కోసం 2024 25 సం//లో మహిళా శక్తి స్కీమ్ ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో ఎంటర్ ప్రైజెస్ నందు 2024-25 సం//రానికి 4211 యూనిట్ల లక్ష్యానికి గాను, 4241 లబ్దిదారులను గుర్తించి, 2621 యూనిట్లు గ్రౌండింగ్ కూడా చేయడం జరిగిందన్నారు. మైక్రో ఫుడ్ ఎంటర్ ప్రైజెస్ 200 యూనిట్లు లక్ష్యానికి గాను 97 యూనిట్లు గుర్తించి, 63 యూనిట్లు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి వివిధ బ్యాంక్ లలో సమర్పించడం జరిగిందని, అందులో 10 యూనిట్లు మంజూరు కాగా 10 యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ జిల్లాకు 04 యూనిట్లు లక్ష్యానికి గాను 05 యూనిట్లు గుర్తించి గ్రౌండింగ్ చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనంఅందరం కంకణబద్ధులం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అభివృద్ధి పనుల నిర్వహణకు శాంతి భద్రతలు చాలా ముఖ్యమైనవని, శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న సమరయోధులు, శాసన సభ్యులు, అందరు ప్రజాప్రతినిదులు, జిల్లా అదనపు కలెక్టరు, జిల్లా ఎస్.పి, వివిధ శాఖల జిల్లా అధికారులను, స్వచ్ఛంద సేవ సంస్థలను, పాత్రికేయులు, జిల్లా ప్రజలందరినీ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనమంతా పునరంకితమవుదామని విజ్ఞప్తి చేస్తూ, ప్రగతి బాటలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్.ఎస్ అధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్డీఓ రామచంద్రనాయక్, జిల్లా అదనపు ఎస్పి రియాజ్ హుల్ హాక్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిఖార్సైన కథనాలకు 'నినాదమే' నిదర్శనం

- పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలువాలే
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నిఖార్సైన కథనాలకు నిలువెత్తు నిదర్శనమే నినాదం పత్రిక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నినాదం తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆయన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధిగా నిలువాలని, ఆ దిశలోనే నినాదం దినపత్రిక నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజల హక్కుల కోసం పోరాడే పత్రికలకు సమాజంలో మంచి విలువలుంటాయన్నారు. అలాంటి అన్ని విలువలు గల పత్రిక నినాదం పత్రిక అని ఆయన కొనియాడారు. సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో నినాదం పత్రిక ముందువరుసలో ఉందని. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత ముందు వరుసలో నిలుస్తూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, నాయకులు ముంజాల రవీందర్, కురిమిళ్ళ శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, నగునూరి రజినీకాంత్, పుల్ల మహేష్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, నినాదం పత్రిక జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అజ్మీరా డాకు నాయక్, భూపాలపల్లి ఇన్చార్జి నరేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్..

### హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్



గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే.
మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## జిమ్ సెషన్‌లో బేబి హీరోయిన్ వైష్ణవి చైతన్య.. వర్కవుట్స్‌తో బిజీబిజీ



బేబి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది వైష్ణవి చైతన్య ఈ భామకు నెట్టింట ఫ్యాన్ ఫాలోయింగ్‌తోపాటు ఫ్యాన్ బేస్ కూడా ఎక్కువేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్‌లో డీజే టిల్లు హీరో సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న జాక్ ప్రాజెక్టులో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ బ్యూటీ ఇటీవలే వర్కవుట్ సెషన్‌లో పాల్గొన్నది. జిమ్‌లో ట్రైనర్ సమక్షంలో వర్కవుట్ చేస్తూ సైజ్ జీరో ఫిజిక్ కోసం చెమటలు చిందిస్తోంది. వైష్ణవి చైతన్య చిరునవ్వులు చిందిస్తూ సెల్ఫీ దిగింది. వైష్ణవి చైతన్య జిమ్ వేర్‌లో అందాలు ఆరబోస్తూ నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. జిమ్ సెషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే మేకర్స్ జాక్ నుంచి వైష్ణవి చైతన్య బ్లాక్ అవుట్‌ఫిట్‌లో కనిపిస్తున్న లుక్‌ను షేర్ చేశారని తెలిసిందే.ఈ మూవీలో వైష్ణవి చైతన్య ముస్లిం యువతిగా కనిపించనున్నట్టు మేకర్స్. జాక్ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. గతేడాది చివరగా లవ్ మీ సినిమాలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం మరో తెలుగు సినిమాను కూడా లైన్‌లో పెట్టింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.



## ఫేక్ వార్తలపై స్పందించిన 'ఆర్‌సీ16' టీమ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఆర్‌సీ16. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. మైసూర్‌లో రామ్ చరణ్‌పై కీలకమైన సన్నివేశాలు తెరకెక్కించారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి సంగీత దర్శకుడు మారినట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దర్శక దిగ్గజం ఏఆర్ రెహమాన్ ఈ మూవీ నుంచి తప్పుకోవడంతో ఆ ప్లేస్‌లో దేవిశ్రీ ప్రసాద్‌ను తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిత్రబృందం తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తలు ఫేక్ అంటూ వెల్లడించింది. ఇలాంటి రూమర్స్‌ను షేర్ చేయొద్దని.. అలాగే వీటిని నమ్మొద్దని అభిమానులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు ఈ సినిమా తదుపరి షెడ్యూల్ 27 నుంచి ప్రారంభం కానుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా..జాన్వీ కపూర్ కథానాయికగా చేస్తుంది.

## దేవాలో షాహిద్‌కపూర్.. పూజాహెగ్డే సీన్‌పై సెన్సార్ అభ్యంతరం..




తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ పూజా హెగ్డే. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగిన ఈ భామ 2024ను మాత్రం జీరో ఇయర్‌గా ముగించేసింది. చాలా కాలంగా సరైన హిట్ కోసం చూస్తున్న ఈ బ్యూటీ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటిలో ఒకటి హిందీ సినిమా దేవా బాలీవుడ్ యాక్టర్ షాహిద్ కపూర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమా స్ఫూర్తితో వస్తోన్న ఈ మూవీకి మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ దర్శకత్వం వహిస్తున్నాడు. పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ఈ చిత్రం జనవరి 31న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అయితే ఇందులో షాహిద్ కపూర్-పూజాహెగ్డే సన్నిహిత సన్నివేశంపై సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలిపినట్టు బీటౌన్ సర్కిల్ టాక్. తాజా టాక్ ప్రకారం సెన్సార్ బోర్డు ఈ సీన్ నుంచి 6 సెకన్లు ట్రిమ్ చేయాలని సూచించిందట. దేవాతో గ్రాండ్ కమ్ బ్యాక్ ఇవ్వాలనుకుంటున్న పూజాహెగ్డేకు మరి ఈ సినిమా ఎలా కలిసి వస్తుందో చూడాలంటున్నారు సినీ జనాలు. రాయ్ కపూర్ ఫిలిమ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పావేల్ గులాటి, ప్రవేశ్ రాణా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షాహిద్ కపూర్ ఈ చిత్రంలో రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్.

## ఎక్కువ రోజులు ఉండదన్నారు



దక్షిణాదిన వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ భామ శ్రద్ధా శ్రీనాథ్. 'జెర్సీ' సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ తాజాగా 'డాకు మహారాజ్'తో మరో హిట్ ఖాతాలో వేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడతోపాటు హిందీ సినిమాల్లోనూ రాణిస్తున్నది ఈ బ్యూటీ. కమర్షియల్ హీరోయిన్‌గా కన్నా.. మంచి నటిగా గుర్తింపు తెచ్చుకోవడమే తన లక్ష్యమంటున్న శ్రద్ధా శ్రీనాథ్ పంచుకున్న కబుర్లు.. మాది ఆర్మీ ఫ్యామిలీ. నాన్నకు తరచూ బదిలీలు అయ్యేవి. దాంతో రెండేండ్లకో రాష్ట్రం మారుతూ.. భిన్న సంస్కృతుల నేపథ్యంలో పెరిగాను. వెళ్లిన ప్రతిచోటా ఓ కొత్తదనం పలకరించేది. సినిమాల్లోనూ నేను అదే పంథాను అనుసరిస్తున్నాను. పాత్రల ఎంపికలో కొత్తదనం ఉండేలా చూసుకుంటున్నాను. డిఫరెంట్ రోల్స్ చేసినప్పుడే కదా.. నటిగా మనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు వస్తుంది! అంతేకాదు, ఏడాదికి ఐదారు సినిమాలు చేస్తూ పరుగులు తీసే రకం కాదు నేను. ఒకటి రెండు సినిమాలే చేసినా.. మంచి కథల్లో భాగం అవ్వాలని కోరుకుంటున్నా. దక్షిణాది భాషా చిత్రాలతోపాటు హిందీలోనూ మంచి కథలు వస్తే నటిస్తున్నా. మాతృభాష కన్నడ తర్వాత నాకు తెలుగు సౌకర్యంగా అనిపిస్తుంది. తెలుగులో నా మొదటి సినిమా 'జెర్సీ'మంచి విజయాన్ని అందుకుంది. తర్వాత మంచి అవకాశాలు వచ్చాయి. 'డాకు మహారాజ్'తో టాలీవుడ్‌లో నా జర్నీ స్పీడందుకుంటుందని భావిస్తున్నా. ఏదైనా కథ నా దగ్గరికి వచ్చినప్పుడు స్క్రిప్ట్ ఎంత స్ట్రాంగ్‌గా ఉందో ఆలోచిస్తాను. అలాగే నా పాత్రకు తగిన ప్రాధాన్యం ఉన్నదో, లేదో చూస్తాను. ఒక ప్రేక్షకురాలిగా ఎలాంటి సినిమా నేను ఇష్టపడతానో.. అలాంటి కథలు ఎంచుకుంటాను. పీరియాడిక్ కథలంటే నాకు చాలా ఇష్టం. 'పొన్నియిన్ సెల్వన్' తరహా సినిమాల్లో భాగం కావాలనే కోరిక ఉంది. నిజ జీవితానికి దగ్గరగా ఉన్న కథలు మరీ ఇష్టం. హీరో బాలకృష్ణతో కలిసి నటించడం గొప్ప అనుభూతినిచ్చింది. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నా. అంత సీనియర్ నటుడైనా.. దర్శకుడు చెప్పేది శ్రద్ధగా వింటారు. ఆయన ఉత్సాహం నన్నెంతో ఆశ్చర్యపరిచింది. సెట్‌లో ఆయనుంటే సందడే సందడి. ఎంతో సరదాగా ఉంటారు. ఒకసారి ఆస్ట్రోనాట్ కావాలనుకునేదాన్ని, మరోసారి న్యూస్‌రీడర్ అయితే బాగుంటుందని అనుకునేదాన్ని. కానీ, ఒక ఏజ్ వచ్చాక లాయర్ కావాలనుకున్నా. 'లా'లో జాయిన్ అయ్యాను. తర్వాత నటనను కెరీర్‌గా మలుచుకున్నా.

## 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741